


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 30-08-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 305 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గొప్ప భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: వాడుక భాషాద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. 'గ్రాంధికాన్ని సరళీకరించి వ్యవహారిక భాషలో ఉన్న అందాన్ని.. పలకడంలో ఉండే సౌఖ్యాన్ని తెలియజెప్పిన భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టిని వచన భాషతో సామాన్యుల చేతికందించిన.. గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం తెలుగుని సన్మానించుకోవడమే' అంటూ ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. 'వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు, ఉత్తరాంధ్ర బిడ్డ గిడుగు రామ్మూర్తి పంతులకు ఇవే నా (జయంతి ) నివాళులు. భాషా సాహితీ రంగాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివి. ఈనాటి పత్రికా భాషకు దిక్సూచి గిరిజన భాషలకూ లిపి సృష్టించిన మహానుభావుడాయన'అని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

### ప్రధాని నరేంద్ర మోదీ



ఢిల్లీ : వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం పరిపాటి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'తెలుగు భాషాభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ ముఖ్యంగా యువతకి నా ధన్యవాదాలు. తన సాహిత్యంతో, తన సాంఘిక సంస్కరణా దృక్పథంతో ఎన్నో తరాలపై చెరగని ముద్ర వేసిన గిడుగు వెంకటరామ్మూర్తి గారికి నివాళులు' అని మోదీ ట్వీట్ చేశారు. కాగా.. ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య కూడా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

తరువాయి 2లో..

# తెలుగును ప్రజల భాషగా తీర్చిదిద్దిన దార్శనికుడు గిడుగు

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : తెలుగు భాషను సామాన్యులకు అందుబాటులోనికి తెచ్చిన దార్శనికుడు గిడుగు రామమూర్తి పంతులు అని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొనియాడారు. శనివారం విఎమ్ఆర్ డిఏ బాలల ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు వాడుక భాషోద్యమానికి మూలపురుషుడైన గిడుగురామమూర్తి పంతులు గారి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమస్త జీవజాలంలో మనిషికి భాష అనేది ఒక వరమని, తన భావాలను ఇతరులకు తెలిసేందుకు వ్యక్తీకరించేదే భాషని చెప్పారు. ప్రపంచంలో అనేక భాషలున్నా తెలుగు భాషకు ప్రత్యేక ఆదరణ వుందన్నారు. గ్రాంధిక భాషలో వున్న తెలుగు వచనాన్నిరామమూర్తి ప్రజల వాడుక భాషలోనకి తీసుకు వచ్చి భాషలో వున్న అందాన్నీ, ఔన్నత్యాన్నీ చాటిచెప్పారన్నారు. దేశంలో అత్యధి.కులు మాట్లాడే భాషల్లో హిందీ తరువాత స్థానంలో తెలుగు భాష వుండడం మనందరికీ గర్వకారణమని అన్నారు. గిడుగు



తరువాయి 4లో..

### విశాఖ సాగరతీరంలో

# యుద్ధ బంకర్లు



విశాఖ తీరంలో బయటపడిన రెండో ప్రపంచ యుద్ధం నాటి కాంక్రీటు బంకర్లు

విశాఖపట్నం : విశాఖ సాగరతీరంలో రెండో ప్రపంచయుద్ధం నాటి కాంక్రీటు బంకర్లు బయటపడ్డాయి. మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఈ బంకర్లు వెలుగు చూశాయి. అరుదైన బంకర్లను చూసేందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. విశాఖపట్నం, యారడ, జాలరి పేట తదితర ప్రాంతాల్లో సముద్రం ఇసుక కోతతో బంకర్లు బయటపడ్డాయి. వీటిని చూసిన విశాఖ వాసులు ఆశ్చర్యపోతున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ వారి తరఫున జపాన్‌తో భారతీయ నావికులు యుద్ధం చేశారు. శత్రు నౌక, వాయు దాడుల నుంచి సాగరతీరంలో ఈ బంకర్ల ద్వారా రక్షణ పొందినట్లు తెలుస్తోంది. జపాన్

తరువాయి 2లో..

### సరిహద్దులో భారీ సొరంగాన్ని గుర్తించిన

# బీఎస్ఎఫ్



జమ్ము: భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు కంచెకి దిగువన భారీ సొరంగ మార్గాన్ని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) గుర్తించింది. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడేందుకు, మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాకు ఉపయోగపడేలా భారీ సొరంగాన్ని ఏర్పాటుచేసుకున్నట్లు బీఎస్ఎఫ్ గుర్తించింది. సరిహద్దు వెంబడి ఇతర రహస్య నిర్మాణాల కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు.

భారత్ వైపు సరిహద్దు కంచె నుంచి 50 మీటర్ల దూరంలో ఉన్న ఈ సొరంగాన్ని.. జమ్ములోని సాంబా సెక్టార్‌లో గురువారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ గుర్తించింది. సొరంగంను పరిశీలించగా 15, 20 "పాకిస్తాన్ గుర్తులు" ఉన్న ప్లాస్టిక్ ఇసుక సంచులను కనుగొన్నట్లు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ రాకేశ్ అస్తానా తెలిపారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా

తరువాయి 2లో..

## రాష్ట్రాలకు జీఎస్టీ బకాయిలు చెల్లిస్తాం : కేంద్రం హామీ

న్యూఢిల్లీ: రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలను చెల్లించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కరోనా మహమ్మారి కారణంగా (దేవుడి చర్యవల్ల) జీఎస్టీ సెస్సు వసూళ్లలో భారీ లోటు ఉన్నప్పటికీ రాష్ట్రాలకు బకాయిలు చెల్లిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు కేంద్ర సర్కారు లేఖ రాసింది. రాష్ట్రస్థాయిలో సాధ్యమయ్యే అప్పుల విషయంలో కేంద్ర స్థాయిలో దూరంగా ఉండాలని తాము భావిస్తున్నామని కేంద్రం ఆ లేఖలో పేర్కొన్నది.

ఇదిలావుంటే, జీఎస్టీ బకాయిలను పూడ్చుకోవడం కోసం రాష్ట్రాలకు ఇటీవల కేంద్రం ఇచ్చిన రెండు ప్రత్యామ్నాయాలపై సందేహాలను నివృత్తి చేయడానికి కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి, ఎక్స్‌పెండీచర్ కార్యదర్శి సెప్టెంబర్ 1న ఆన్‌లైన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో

తరువాయి 2లో..

# భావనపాడు పోర్టును ప్రభుత్వమే నిర్మిస్తుంది

### రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు



శ్రీకాకుళం : భావనపాడు పోర్టును ప్రభుత్వమే నిర్మిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు తెలిపారు. శని వారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, టెక్కలి సబ్ కలెక్టర్ గనూర్ సూరజ్ ధనుంజయ తో మంత్రి భావనపాడు పోర్టుపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ భావనపాడు పోర్టు శ్రీకాకుళం జిల్లాకు తలమానికం అన్నారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా అనే పేరును చెరిపివేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భావనపాడు పోర్టు డిపిఆర్ ను రైట్స సంస్థ తయారు చేసిందని ఆయన అన్నారు. పోర్టును ల్యాండ్ లార్డ్ మోడల్ లో భావనపాడు పోర్టు అభివృద్ధి కార్పొరేషన్ (బిపిడిసిఎల్) ఆధ్వర్యంలో ప్రభుత్వమే నిర్మిస్తుందని మంత్రి చెప్పారు. బిపిడిసిఎల్ ను స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్.పి.వి) గా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పోర్టు ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ ఏజెన్సీ క్రింద టాటా ఇంజనీరింగ్

తరువాయి 2లో..





తెలుగు వ్యవహారిక భాషా పితామహులు కీ.శే గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా ఉడా చిల్డ్రన్ థియేటర్ లో జరిగిన తెలుగు భాషా దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తదితరులు

## మంత్రి బొత్సను పరామర్శించిన యువజన విభాగం నాయకుడు నంబాళ్ల రాజేష్



విశాఖ నార్త్ : ఇటీవల రాష్ట్ర మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ కి మాతృ వియోగం అయ్యినందున వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల రాజేష్ కుమార్ శుక్రవారం నాడు ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాతృ మూర్తి చిత్రం కలిగిన జ్ఞాపికను మంత్రి బొత్సా సత్యనారాయణ కు అందజేసిన రాజేష్ .

## విశాఖకు పరిపాలనా రాజధాని ఉత్తరాంధ్ర ప్రజలు హక్కు




కంచరపాలెం : విశాఖను పరిపాలనా రాజధానిగా అభివృద్ధి చేయడం వలన ఈ ప్రాంతంలో ఉన్న యువతలో పాటు యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ నగరం ఒక గ్రోత్ ఇంజన్ మాదిరిగా ఉపయోగపడుతుందని తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేక చర్యకు నిరాశగా పరిపాలనా వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖకు పరిపాలనా రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు అను నినాదంతో విశాఖ ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం సభ్యులు మరియు విద్యార్థులు విశాఖ ఉత్తర నియోజకవర్గం కంచరపాలెం కప్పరాడ,సంజీవయ్య కోలని కొండపై ఉన్న జాతీయ జెండా వద్దకు వెళ్ళి ప్లకార్డులు, జెండాలను ప్రదర్శించారు.

## మానవత్వం కలిగిన మనిషి డిఎస్పి విజయకుమార్ - ఓసీ సంఘం



మైదుకూరు : మైదుకూరు డి.ఎస్ .పి. విజయ కుమార్ మంచి మనిషి మానవత్వవిలువలు కలిగిన మనిషి అని ఓ సి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి చెప్పారు. అదేవిధంగా పులివెందుల సబ్ - ఇన్స్పెక్టర్ గోపీనాథరెడ్డి కూడా ఎంతో ధైర్యశాలి సమర్థవంతమైన అధికారి అని నిన్న జరిగిన సంఘటనే అందుకు నిదర్శనం అని ఆయన కొనియాడారు పోలీస్ వ్యవస్థ చాలా గొప్పది ఈ వవ్యస్థలో ఇలాంటి గొప్పవారు ఉండటం వల్లనే పోలీస్ వ్యవస్థకు మంచిపేరు ఉందన్నారు మైదుకూరు డి ఎస్ పి విజయకుమార్ మైదుకూరు డివిజన్ లో కొంతమంది పోలీసులు ప్రజలను ఇబ్బందులకు గురిచెయ్యాలని చూస్తే వారిని కాపాడిన గొప్ప మనిషి అని తెలిపారు ఆ రోజు విజయకుమార్ వారిని కాపాడకపోతే వారు గ్రామం వదిలి పోయేవారని తెలిపారు ఇలాంటి మూడు సంఘటనల్లో డి.ఎస్.పి. విజయకుమార్ వారి మానవ త్వాన్ని చాటుకున్నారని ఓ సి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి తెలిపారు ఇలాంటి మంచి అధికారులను రాష్ట్రప్రభుత్వం గుర్తించి గౌరవించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఇద్దరు పోలీస్ అధికారులు నాకు తెలియదు వారి ముఖం కూడా ఇంతవరకు చూసిందిలేదని ఆయన తెలిపారు.పులివెందుల సబ్ ఇన్స్పెక్టర్ విషయం ప్రపంచం అంతా చూసారు మైదుకూరు డి.ఎస్.పి మానవతావాది అనేదానికి నా వద్ద ఆధారాలు ఉన్నాయి అవి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తానని ఆయన తెలిపారు.

## ఆన్‌లైన్‌లో తెలుగు భాషా దినోత్సవాలు




మురళీనగర్ : వానితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఆన్లైన్లో చాలా చక్కగా జరుపుకున్నామని తెలియజేసారు. క్లబ్ అధ్యక్షురాలు అయినటువంటి ఉమాదేవి మాట్లాడుతూ వ్యావహారిక భాషోధ్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. తెలుగు భాష తీయదనం.. తెలుగుభాష గొప్పతనం తెలుసుకున్న వాళ్లకు తెలుగే ఒక తీయదనం' అంటూ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గుర్తుచేసుకుందాం..అని చాలా చక్కగా అందరికీ తెలుగుదనం కోసం వివరించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వానితా సభ్యులు పాల్గొన్నారుఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసారు.

## కవయిత్రి చెక్కా రమాదేవి సేవలు అభినందనీయం

### - విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ



మద్దిలపాలెం : నాలుగు శాబ్దాల పాటు సాహితీ రంగానికి చెక్కా రమాదేవి అందిస్తున్న సేవలు అభినందనీయమని విశాఖ లోక్ సభ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. నగరానికి చెందిన కళా తపస్వి సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా ట్రస్ట్ శనివారం ఉదయం లాసెన్స్ బే కోలనీ ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఎంవీవీ చెక్కా రమాదేవిని ఘనంగా సత్కరించి మాట్లాడారు. కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. రచయిత్రిగా, గాయనిగా, నృత్య కారిణి గానే కాకుండా గొప్ప సంఘ సేవకురాలైన చెక్కా రమాదేవి సేవల్ని గుర్తించి తెలుగు భాషా దినోత్సవం నాడు గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, కళా రంగాల ప్రతినిధులు ఏ. లక్ష్మీ రెడ్డి, బి.సత్య మాధవి, ఆర్.లక్ష్మీ ప్రసన్న, కె.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఓసిలకు కల్యాణలక్ష్మి పథకం అమలు చేయాలి : - మద్ది నాగలక్ష్మి



నందిగామ : కృష్ణ జిల్లా, నంది గామ మండలం, పల్లగిరి గ్రామానికి చెందిన మద్ది నాగలక్ష్మి ని ఓసి సంఘం మహిళా విభాగం నంది గామ నియో జకవర్గ అధ్యక్షు రాలిగా నియమించా రని మద్ది నాగలక్ష్మి తెలిపారు. ఈ నియామకం ఓ.సి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బా రెడ్డి ఈ మెయిల్ ద్వారా నాకు పంపారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మద్ది నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ఓ.సి లకు "కళ్యాణలక్ష్మి" పథకం అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ప్రతి మండలంలో నిరుపేద ఓ.సి విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చెయ్యాలని ఆమె కోరింది.

ఈ పదవి రావడానికి సహకరించిన షేక్ లక్ష్మి మరియు విద్యార్థి నాయకుడు అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## భావనపాడు పోర్టును ప్రభుత్వమే నిర్మిస్తుంది

కన్సల్టెన్సీ కి ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మూడు రోజుల క్రితం శ్రీకాకుళం అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించే భావనపాడు పోర్టు ట్రస్ట్ పై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. ఎగుమతులు, దిగుమతులలో రాష్ట్రం ప్రాముఖ్యత కలిగి ఉందని పేర్కొంటూ 2024 - 25 సంవత్సరం నాటికి రూ.300 నుండి 350 మిలియన్ టన్నులకు ఎగుమతులు పెంచుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో నాలుగు భావనపాడు, కాకినాడ ఎస్.ఇ.జెడ్, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. భావనపాడును మొదటి దశలో 500 ఎకరాల్లో మూడు సాధారణ కార్గో బెర్తులతోపాటు, ఒక బల్క్ కార్గో బెర్తును నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఈ పనులను 36 నెలలలో పూర్తి చేయుటకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు మొత్తం 2,217 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడుతుందని పేర్కొంటూ దేవునల్తాడ, భావనపాడు గ్రామాల్లో 2,217 ఎకరాలు ఉందని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని లో ప్రజల ఇష్ట ప్రకారం మంచి ప్యాకేజీ ఇచ్చి, వారికి నచ్చిన ప్రదేశంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మిస్తామని చెప్పారు. ఐదు వందల ఎకరాల్లో మొదటి దశ నిర్మాణం అనేదానిపై ప్రజల్లో కొన్ని సందేహాలు నెలకొన్నాయని పేర్కొంటూ ప్రాజెక్టు గురించి పరిశ్రమల ముఖ్యకార్యదర్శి, జిల్లా కలెక్టర్, మేరిటైమ్ బోర్డు సిఇఓ, పట్టణ మౌళికసదుపాయాల సంస్థ ఎం.డితో చర్చించామని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా 4 నుండి 7 రోజుల్లో భావనపాడు, దేవునల్తాడ, మర్రిపాడు, సీతానగరం, శలగపేట గ్రామాల ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా హౌసింగ్ యూనిట్ల క్రింద ప్రజల ఇష్ట ప్రకారం ఇంటి స్థలం గాని, ఇంటిని గాని లేదా అందుకు సమానమైన నగదుగాని ఇస్తామని చెప్పారు. హౌసింగు యూనిట్ క్రింద అవసరం లేదు అనుకుంటే వన్ టైమ్ సెటిల్మెంట్ కింద నగదును చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఎంప్లాయిమెంట్ సెటిల్మెంట్ కింద కొంత నగదు చెల్లిస్తామని లేదా నెల వారీ పెన్షన్ కావాలంటే దానిని అందిస్తామని మంత్రి అప్పల రాజు తెలిపారు. గ్రామం నుండి తరలి వెళ్లేటప్పుడు రవాణా చార్జీలను, అలాగే జీవన ఉపాధి కోల్పోయిన వారికి కొంత నగదును, చిల్లర వ్యాపారం చేసే వారికి నగదు తదితర అంశాలను పరిశీలించి మంచి ప్యాకేజి ఇస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో గతంలో చేపట్టిన కొవ్వాడ, వంశధార తదితర ప్రాజెక్టులకు ఇచ్చిన ప్యాకేజీలను పరిగణలోకి తీసుకుని భూసేకరణకు అవసరమగు నగదు చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. జగన్ పాలన మీ పాలన అని, మీ తమ్ముడు, మీ అన్నయ్య పాలిస్తున్నాడని %--% ఎవరికి అన్యాయం జరగదని ఆయన చెప్పారు. ఇది గొప్ప అవకాశం అని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన చేపట్టిన వెంటనే పోర్టు పనులు అమలు చేస్తున్న నాయకుడు జగన్ అన్నారు. అధికారంలో రాగానే నిర్మాణానికి చర్యలు చేపట్టారని, ప్రజలను చక్కగా చూసుకుంటున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారులు ఉన్నారని, వారిలో హార్బర్ కోసం సందేహాలు ఉన్నాయని పేర్కొంటూ వజ్రపుకొత్తూరు మండలంలో భావనపాడు, దేవునల్తాడ గ్రామాలకు దగ్గరలో నువ్వల రేవు - మంచినీళ్ల పేట ఫిషింగ్ జెట్టీ నిర్మాణం ప్రారంభమైందని, దాన్ని పూర్తిస్థాయి హార్బర్ కింద ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వద్ద కూడా అతి త్వరలో హార్బర్ పనులు ప్రారంభిస్తామని అన్నారు. మత్స్యకారుల వలసలు నివారిస్తాయని ఆయన పేర్కొన్నారు. భావనపాడు పోర్టు ప్రముఖపాత్ర పోషిస్తుందని అన్నారు.

**ఉద్దానానికి 7 వందల కోట్లతో తాగు నీరు :** ఉద్దానం ప్రాంతానికి అతి త్వరలో ఇంటింటికీ తాగు నీరు అందించే ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అప్పల రాజు అన్నారు. వంశధార నీటిని తీసుకురావడం జరుగుతందని చెప్పారు. ప్రాజెక్టును 7 వందల కోట్ల రూపాయల బృహత్తర ప్రణాళికతో చేపడుతున్నామని, అతి త్వరలో భూమి పూజ చేస్తామని మంత్రి ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ భావనపాడు పోర్టు పనులను అతి త్వరలో చేపట్టుటకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. భూసేకరణ డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఇస్తామని, అన్నారు. కొవ్వాడ ప్రాజెక్టు భూ సేకరణకు రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఉపయోగించి భూ సర్వేను పూర్తి చేస్తామని చెప్పారు. ప్రత్యేక సర్వే బృందాన్ని ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

తెలిపారు. ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం భాష, సంస్కృతులే చక్కని పునాది వేస్తాయని ఆయన పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి అయిన తెలుగు భాషా దినోత్సవం నాడు భాష, సంస్కృతి, సమాజం పరంగా మనం ఎక్కడ ఉన్నామనే అంశాన్ని సింహావలోకనం చేసుకోవటం ముదావహమని తెలిపారు. మాతృభాష దినోత్సవమంటే నిజమైన స్వాభిమాన దినోత్సవమని పేర్కొన్న ఉపరాష్ట్రపతి, విదేశాల్లో ఉంటూ మాతృభాష కోసం తపిస్తున్న ప్రవాస తెలుగు ప్రజలకు, అదే విధంగా ఈ కార్యక్రమ ఏర్పాటుకు చొరవ తీసుకున్న, పాల్గొన వారందరికీ అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రాలకు జీఎస్టీ బకాయిలు చెల్లిస్తాం : కేంద్రం హామీ

రాష్ట్రాలు లేవనెత్తే సందేహాలకు వారు సమాధానం ఇవ్వనున్నారు. జీఎస్టీ పరిహారం చెల్లింపు విషయమై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల రాష్ట్రాల ముందు రెండు ప్రతిపాదనలు ఉంచారు. వాటిలో మొదటిది ఆర్బీఐ నుంచి తక్కువ వడ్డీకి రాష్ట్రాలకు రుణం ఇప్పించడం. రెండోది రూ. 2.5 లక్షల కోట్ల నిధిని ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా రాష్ట్రాలకు అందుబాటులో ఉంచడం.

కాగా, ఈ ఏడాది జీఎస్టీ సెస్సు వసూళ్లలో భారీ లోటు ఏర్పడిందని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. ఒక ఆర్థిక ఏడాదిలో రూ.3 లక్షల కోట్లు వసూలు కావాల్సి ఉండగా ఈ ఏడాది అది రూ.65 వేల కోట్లకు మించే అవకాశం లేదని ఆర్థికశాఖ అంచనా వేసింది. అంటే ఈ ఏడాది దేవుడి చర్య (కరోనా మహమ్మారి) కారణంగా రూ.2.35 లక్షల కోట్ల లోటును ఏర్పడిందని తెలిపింది.

## సరిహద్దులో భారీ సొరంగాన్ని గుర్తించిన బీఎస్ఎఫ్

కురుస్తున్న వర్షాలకు కొన్ని చోట్ల భూమి మునిగిపోతున్నట్లు గమనించిన బీఎస్ఎఫ్ జవాన్ల అనుమానం వచ్చిందని, దాంతో భూమిని కదిలించే యంత్రంతో వెళ్లి చూడగా నిర్మాణంలో ఉన్న 20 మీటర్ల పొడవు సొరంగం బయటపడిందని చెప్పారు.

ఈ సొరంగం ప్రారంభంలో 25 అడుగుల లోతును కలిగి ఉన్నదని, బీఎస్ఎఫ్ "తిమింగలం" సరిహద్దు పోస్ట్ సమీపంలోనే ఉండటం విశేషం. ఇలాంటి ఇతర రహస్య నిర్మాణాలను గుర్తించడానికి ఈ ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మెగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఆపరేషన్ పర్యవేక్షణ కోసం బీఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ (జమ్మూ) ఎన్ఎస్ జమ్వాల్ కూడా ఈ ప్రదేశాన్ని సందర్శించారు. జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ వెంబడి 3,300 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దులో మోహరించిన బీఎస్ఎఫ్ జవాన్ల అప్రమత్తమయ్యారు. ఉగ్రవాదులు ఐబీని ఉల్లంఘించి దేశంలోకి చొరబడటానికి ప్రయత్నిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సొరంగాలను గుర్తించేందుకు భూమిలోకి చొచ్చుకుపోయే రాడార్లను మోహరించడానికి సరిహద్దు దళం ప్రయత్నిస్తున్నది. గతంలో కూడా జమ్ము సరిహద్దులో బీఎస్ఎఫ్ సొరంగాలను గుర్తించాయి.

## విశాఖ సాగరతీరంలో యుద్ధ బంకర్లు

నావికా సైన్యాన్ని ఎదురించేందుకు కాంక్రీట్ బంకర్ల నిర్మాణం జరిగిందని భావిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ సైన్యం విశాఖపట్నంపై కూడా దాడిచేసేందుకు సిద్ధపడిందని చరిత్రకారులు చెబుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధ పరిణామాలతోనే విశాఖలో తూర్పు నావికాదళం ఏర్పడిందని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.

## యన్ సి సి ఆఫీసర్ కు పదోన్నతి



విశాఖ సిటీ : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీకి చెందిన కెప్టెన్ టి బ్రహ్మానందరెడ్డి మేజర్ గా పదోన్నతి పొందినారు.2(ఆంధ్రా) ఆర్టిలరీ బ్యాటరీ యన్ సి సి యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బి రవీంద్రరావు శ్రీ బ్రహ్మానందరెడ్డి కి బంగారు భుజకీర్తులతో సత్కరించారు. అశోక స్థంబ చిహ్నం గల భుజకీర్తులతో ధరించుట ద్వారా ఇకపై కెప్టెన్ బ్రహ్మానందరెడ్డి మేజర్ బ్రహ్మానందరెడ్డి గా వ్యవహారింవబడతారు.విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ప్రస్తుతం ఉన్న ఆర్మీ యన్ సి సి ఆఫీసర్లులలో మేజర్ బ్రహ్మానందరెడ్డి గా పదోన్నతి పొందిన ఏకైక వ్యక్తి.వీరు ఈ పదవిలో 8 సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఆఫీసర్ వై సత్యం , లెఫ్టినెంట్ జె రామారావు, ప్రధమ శ్రేణి ఆఫీసర్ యమ్ యన్ వి విశ్వనాధం , సుబేధార్ మేజర్ కె కె సజీవన్ , ఇతర ఆఫీసర్లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోవిడ్-19 వ్యాప్తిని నివారించడానికి యూత్ వింగ్, విసిసిఐ

## వైజాగ్ వాలంటీర్లకు 1000 మాస్కుల విరాళం



విశాఖపట్నం : వైజగపతం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (విసిసిఐ) 1931 లో స్థాపించబడింది. వైజగపతం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న యూత్ వింగ్, నగరంలోని యువ పారిశ్రామికవేత్తల ప్రయోజనాలను ప్రోత్సహించే వృత్తిపరమైన సంస్థ. కోవిడ్-19 వ్యాప్తిని నివారించడానికి శనివారం యూత్ వింగ్, విసిసిఐ వైజాగ్ వాలంటీర్లకు 1000 మాస్క్ లను విరాళంగా ఇచ్చింది. ఈ మాస్క్ లను వైజాగ్ వాలంటీర్స్ సతీష్ కు అందజేశారు. ఈ కార్యక్రమానికి యూత్ వింగ్ అధ్యక్షులు సి.వి అనిరుధ్‌రావు మరియు శ్రీకాంత్ ప్రాతినిధ్యం వహించారు.




జియాని శ్రీధర్ జన్మదిన కార్యక్రమం సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు చారేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు అండగా నిలుస్తూ, 52వవార్డు ప్రజల మన్ననలు పొందుతున్న మా సోదరుడు జియాని శ్రీధర్ ఇటువంటి జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని మాదాసు చారేంద్ర హృదయపూర్వక ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.



జగదాంబ దగ్గర నివాసం ఉంటున్న అప్పన్న కుమార్తె చిరంజీవి దీక్షిత డెంగ్యూ జ్వరంతో భాదపడుతుందండం తో 32వవార్డ్ టీడీపీ అభ్యర్థి పంపన రాజ్యలక్ష్మి స్పందించి 20వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తేజ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న

## గంజాయి స్వాధీనం



పట్టుబడిన నిందితులు

గొలుగొండ : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కేడిపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేడిపేట ఎస్సై సిహెచ్.భీమ రాజు అందించిన వివరాల మేరకు కేడిపేట అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద శనివారం వాహనాల తనిఖీలో చేస్తుండగా ఆటోలో ముగ్గురు వ్యక్తులు కలిసి 98 కేజీల గంజాయి తెస్తుండగా పట్టుబడ్డారన్నారు.

కొయ్యూరు మండలం బకులూరు గ్రామానికి చెందిన పెయ్యల రమేష్, జీకేవీధి మండలం చెందిన సంకాడ కొత్తూరు గ్రామానికి చెందిన వజ్రపు బుజ్జి, లగేజే రామకృష్ణలను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు.

# ‘అపూర్వ’ సహాయానికి శ్రీకారం

- కోటి రూపాయలతో హాస్టల్ నిర్మాణానికి సిద్ధం - అవగాహన ఒప్పందంపై సంతకాలు
- హర్షం వ్యక్తం చేసిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాసరావు



ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు కళాశాలకు అపూర్వ సహాయం అందిచడానికి ముందుకు వచ్చారు. కోటి రూపాయల వ్యయంతో అధునాతన హాస్టల్ భవనం నిర్మించి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన అవగాహన ఒప్పందంపై ఇంజనీరింగ్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం.వి రావులు సంతకాలు చేశారు. అనంతరం ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలకు బలమైన పూర్వవిద్యార్థులు సంపద కలిగి ఉందన్నారు. వీరు నేటి తరానికి ఉపయుక్తంగా హాస్టల్ నిర్మాణం చేసి ఇవ్వడానికి ముందకు రావడం ముదావ హమన్నారు. ఇది మరెందరికో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం.వి రావు మాట్లాడుతూ సమిష్టి కృషితో ఈ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. త్వరలో నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందించిన తోడ్పాటుతో ఇది సాకారం అవుతోంద న్నారు. మెత్తం 150 మంది విద్యార్థులకు వసతి కల్పన సాధ్యపడుతుందన్నారు. కార్యదర్శి ఆచార్య పసుమర్తి మల్లికార్జున రావు మాట్లాడుతూ మూడు అంతస్థులతో 45 గదులు, రీడింగ్ రూమ్, మెస్, కిచెన్ వంటి సదుపాయాలతో దీనిని తీర్దిదిద్దడం జరుగుతుందన్నారు. తొలి దశలో మూడు అంతస్థులు నిర్మాణం చేస్తామని, ఐదు అంతస్థుల నిర్మాణానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి నౌషద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన

## గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

గాజువాక : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గాజువాక సీనియర్ పాత్రికేయులు, వార్త రిపోర్టర్ స్వర్గీయ ప్రసాద్ కుటుంబాన్ని గాజువాక మొదటి శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పరామర్శించారు. శనివారం ప్రసాద్ స్వగృహంలో కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ సమాజంలో అవినీతి అక్రమాలపై ప్రసాద్ రాసిన వార్తా కథనాలు అధికారుల గుండెల్లో దడ పుట్టించేవని అన్నారు. ప్రసాద్ మరణం పత్రికా రంగానికి తీరనిలోటని అన్నారు. గాజువాక నియోజకవర్గంలో వార్తా పత్రికకు ఇంచార్జ్ గా ఉంటూ పత్రికా రాంగానికి ప్రసాద్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమము లో వైకాపా నాయకులు డి పి ఆర్ చందు, సియ్యాద్రి సత్య రావు, పోలీసు నాయుడు, పాత్రికేయమిత్రులు సాక్షి శశి, ప్రకాష్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

29వవార్డులో డ్వాక్రా 157 పొదుపు సంఘాల మహిళల అకౌంట్‌లో

## మొదటి విడత డబ్బులు జమ

విశాఖపట్నం : ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకం వైస్సార్ ఆసరా లో భాగంగా శనివారం 29వ వార్డ్ లో డ్వాక్రా 157 పొదుపు సంఘాల మహిళల అకౌంట్ లో మొదటి విడత డబ్బులు వాళ్ల అకౌంట్ లో జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు మరియు వార్డ్ బిల్ కలెక్టర్ మరియు సచివాలయ అడ్మిన్ నాగమణి, బాబీ, సి.ఓ. రత్నం, వార్డ్ మహిళ నాయకురాలు పల్లా రాదలక్ష్మి, ఒమ్మి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆవిష్కరణల దిశగా పరిశోధనలు సాగాలి

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



టి.ఎం రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ తదితరులు

ఆంధ్రాయూనివర్సిటీ : నూతన ఆవిష్కరణల దిశగా పరిశోధనలు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఏయూ బయోటెక్నాలజీ విభాగంలో నిర్వమించిన ‘ఆచార్య టి.ఎం.రాధాకృష్ణ, టి.ఆర్ భారతి’ స్మారకోపన్యాసంలో పాల్గొన్నారు. ముందుగా ఆచార్య రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆచార్యునిగా, పరిపాలనా దక్షునిగా ఆచార్య రాధాకృష్ణన్ సుపరిచితులన్నారు. ఆయన నిరంతరం తన జ్ఞానాన్ని నేటి తరానికి అందించే ప్రయత్నం చేసారన్నారు.

వర్సిటీలో ఇంటర్ డిసిప్లేనరీ రీసెర్చ్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణగా తీర్చిదిద్దిందన్నారు.ఉన్నత విద్యలో 50 శాతం జిఇఆర్ సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఉన్యత విద్యను బలోపేతం చేసే దిశగా జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల సంపూర్ణ వికాసం సాధించే దిశగా ఇవి ఉపకరిస్తాయన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య లక్ష్మి, ఆచార్య జి.సుధాకర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్‌మెంట్స్ ఇన్ బయోటెక్నాలజీ అంశంపై అమెరికా నుంచి డాక్టర్ ఏ.ఆర్.కె ప్రసాద్ ఆన్‌లైన్‌లో ప్రసంగించారు.

స్థానిక ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఫోటోను వేసి

## అభిమానాన్ని చాటుకున్న మల్లిఖార్జున్ స్వామి



పరవాడ : జివియంసి పరిధిలో గల దేశపాత్రునిపాలెం గ్రామానికిచెందిన మల్లిఖార్జున్ స్వామిఅనేవ్యక్తి పిల్మ్ ఇండేస్ట్రీలో అర్ట్ డైరక్టర్ రవీంద్రరెడ్డి వద్ద అసిస్టెంట్ గా విదులు నిర్వర్తించేవారు. ఈయన స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చిత్రపటాన్ని వేసి ఎమ్మెల్యే అదీప్ పట్ల అభిమాన్ని చాటు కున్నారు. ఇటీవలే అధీప్‌రాజ్ గ్రీన్ అర్మీ ప్రారంభానికి దేశపాత్రుని పాలెం వచ్చిన అయనకు ఈచిత్రపటాన్ని బహు కరించారు. ఈ కార్యక్రమంలో దేశపాత్రునిపాలెం వైసిపి నాయకులు కాసు అంజిరెడ్డి, వెన్నల, శివ తదితరులు పాల్గొన్నారు.

గరికపోచలు అలంకరణలో

## స్వయంభూ విఘ్నేశ్వరుడు



గరికపోచలు అలంకరణలో చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరుడు.

చోడవరం : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్వయంభు విగ్నేశ్వర స్వామి వారు 8 వరోజు శనివారం గరిక పోచల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో గరికపోచలు, వివిధ రకాల పూలతో స్వామి వారిని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

బంగారమ్మపాలెం, అంకుపాలెం గ్రామాల్లో

## కోవిడ్ నిర్ధారణ పరీక్షలు



చోడవరం : చోడవరం పట్టణ శివారు బంగారమ్మ పాలెం, అంకు పాలెం గ్రామాలలో కోవిడ్ 19 కమ్యూనిటీ వ్యాప్తి పై అవగాహన కల్పించుకునేదుకు శనివారం కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు సంబంధించిన ఐ సి ఎం ఆర్ ఆర్గనైజేషన్ ద్వారా, గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు.10 ఏళ్ళ వయస్సు దాటిన వారి నుంచి రాండం గా శాంపిల్స్ సేకరించారు. బంగారమ్మ పాలెం గ్రామంలో 84, అంకు పాలెం లో 105 మంది నుండి శాంపిల్ సేకరించారు. అనంతరం పి హెచ్ సి అధికారిని డాక్టర్ దమయంతి మాట్లాడుతూ సరో సర్వైలెన్స్ శాంపిల్ సేకరించి పరీక్ష చేయడం ద్వారా ప్రస్తుత ఈ పరిస్థితులలో కోవిడ్ 19 వ్యాప్తి పరిస్థితిని అంచనా వేయవచ్చని, దీనికోసం గ వ రవరం పీఎస్ పరిధిలో ఈ రెండు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడం, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక దూరం పాటించాలని, కోవిద్ లక్షణాలు ఉంటే అన్ని ఆరోగ్య కేంద్రాలు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన హీరో కింగ్ నాగార్జున జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : వన్ టౌన్ లోగల వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి వృద్ధాశ్రమంలో ఏపీ స్టేట్ వైడ్ అక్కినేని నాగార్జున నాగ చైతన్య అఖిల్ ఫ్యాన్స్& సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. రాము యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు (బెడ్ షీట్స్) మరియు పండ్లు పంచిపెట్టారు జనరల్ సెక్రెటరీ కె. శ్రీనివాస్ తోపాటు సీనియర్ అక్కినేని అభిమాని దిబ్బ శంకర రావు తో పాటు.. సంస్థ కార్యవర్గ సభ్యులు గొంప గోవింద్ యాదవ్.. రాజు..సంతోష్ కుమార్, శివమణి, చిదంబరం కిషోర్ భాగ్యరాజు ఎల్లయ్య రెడ్డి పాల్గొన్నారు.




వివేకానంద సంస్థకు.. పప్పులు, పంచదార నిత్యావసర వస్తువులు అందజేసిన

## రామకృష్ణ మఠం స్వామీజీ..

విశాఖపట్నం : విశాఖలో వన్‌టౌన్ ప్రాంతం... వివేకానంద అనాధాశ్రమంకు రామకృష్ణ మఠం స్వామీజీ.. పప్పులు, పంచదార, నిత్యవసర అందజేశారు. వృద్ధాశ్రమంలో ఉన్న.. వృద్ధుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారు సంతోషంగా ఉండాలని ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో.. అధ్యక్షుడు సూరాడ అప్పారావు అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు



# విజయభాను సంపాదకీయం

## ఏ రకంగా చూసినా మేలైనదే

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణం లో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన వారికి సైకిల్‌తో అనుబంధం ఉంటుంది. నేను పెరిగిన ఒడిశాలోని రూర్కెలా అలాంటి అనుభూతిని ఇచ్చేదే. దాదాపు నలభయేండ్ల కిందటి ఆ జ్ఞాపకాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. వానలో కాళ్లు దిగబడే బురద ప్రాంతాల్లో సైక్లింగ్ నాకిప్పటికీ గుర్తొస్తుంటుంది. సైకిల్‌పై నా తొలి దీర్ఘ ప్రయాణం ఒక పిక్నిక్ కోసం మిత్ర బృందంతో కలిసి 35 కిలోమీటర్లు వెళ్లడం. మా కాలేజీకి కూడా 15 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం.

హైదరాబాద్‌లో సెటిలైన తరువాత పరిసరాల్లోని శామీర్‌పేట, ఫాక్స్ సాగర్, తుర్కపల్లి చెరువు, ఘట్‌కేసర్, నర్సాపూర్, లాల్‌గడి మలక్‌పేట తదితర ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించడం మరిచిపోలేని గొప్ప అనుభూతి. నేను నా ఇంగ్లిష్ కవితల తొలి పుస్తకాన్ని (మూవింగ్ ఆన్..) తెచ్చినప్పుడు మూడునెలలపాటు ఆ ప్రదేశాలన్నింటినీ కలియదిరిగాను. అక్కడి పచ్చదనం మనిషిలోని భావుకుడిని తట్టిలేపేది.

ఈ కొవిడ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నాకు మళ్ళీ సైక్లింగ్ కోరిక చెలరేగింది. లాల్‌గడి మలక్‌పేట పరిసరాల్లో తిరిగాను. ప్రణాళిక లేని, వేగవంతమైన నగరీకరణ తెచ్చిన దుష్ఫలితాలు నన్ను దిగ్భ్రాంతికి గురిచేశాయి. గ్రామాలు కూడా నగరాల వలెనే గందరగోళంగా మారిపోతున్నాయనిపించింది. సైకిళ్ల వల్ల గ్రామాలకు మళ్ళా పల్లెదనం తేవచ్చా అనే ఆలోచన కూడా కలుగుతున్నది. ఇది బంగారు తెలంగాణ సాధనకు దోహదపడుతుందా అనే ఆలోచన కూడా కలుగుతున్నది.

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణంలో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

ఆఫీసుకు వెళ్ళడానికైనా, సంతోషం కోసమైనా పల్లెల్లో ఉన్నవారు సైకిళ్ళపై వెళ్ళే అవకాశం ఎందుకు ఉండకూడదు! ప్రతి ఊరిలో జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయితీకి కొన్ని సైకిళ్ళు కేటాయించాలి. వీటిని అందరూ వాడుకోవాలె. పొలం దగ్గరికి, బడికి పోయేవారు ఈ సైకిళ్ళను వాడుకోవచ్చు. సైకిళ్ళను మాత్రమే అనుమతించే ఆదర్శ గ్రామాలను తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. రోడ్డు ప్రమాదాలుండవు. కాలుష్యం తగ్గుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అసలే ఉండవు.

ఇదే వ్యూహాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి చిన్న, మధ్యస్థాయి పట్టణాలలో అమలు చేయవచ్చు. సైకిల్‌పై వెళ్ళడాన్ని ఒక ప్రశాంతమైన ప్రయాణంగా, ఫ్యాషన్‌గా మార్చాలి. తెలంగాణలోని పలు చిన్న మధ్యతరహా పట్టణాలలో మంచి రహదారులున్నాయి. కానీ ఇవి మెల్లగా ట్రాఫిక్ జామ్ వంటి గందరగోళంలోకి జారుకుంటున్నాయి. కాలేజీలు, పాఠశాలల చుట్టూరా ఉండే కొన్ని కాలనీలను సైక్లింగ్ జోన్స్‌గా ప్రకటించు కుంటే ఉపయోగం.

సైకిల్ ఎంత ఉపయోగకరమనేది పాశ్చాత్య దేశాలను గమనిస్తే అర్థమవుతుంది. డచ్ ప్రభుత్వం ఏటా 595 మిలియన్ యూరోలను సైక్లింగ్ కోసం ఖర్చు చేస్తున్నది. అంటే ప్రతి పౌరుడికి సగటున 35 యూరోలు వెచ్చిస్తున్నది. దీనివల్ల ఒక పౌరుడు సగటున ఏటా 912 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. దీనివల్ల వైద్యం కోసం చేసే ఖర్చు 19 బిలియన్లు మిగులుతున్నవి. ఇది జీడీపీలో 3 శాతం. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రం కూడా సైకిల్ సంస్కృతిని పెంపొందిస్తే బాగుంటుంది.

నెదర్లాండ్స్‌లో సగానికి పైగా జనాభా సైకిళ్ళపై ప్రయాణిస్తారు. బెల్జియం, జర్మనీ, నార్వే, ఇంగ్లాండ్, స్వీడన్ తదితర దేశాలలో కూడా సైకిల్ ప్రాముఖ్యం కనిపిస్తుంది. భారత్ ఎప్పుడూ పోల్చుకునే చైనాలో కూడా సైకిల్ పోకడ ఉన్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ సైకిళ్ళు ఉన్నది షాంఘైలోనే. కార్లకన్నా సైకిళ్ళ సంఖ్యే ఎక్కువ ఉంటుందంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. తెలంగాణ నుంచి ఒక అధికార బృందం ఈ దేశాలకు వెళ్ళి సైకిల్ ప్రయాణం కోసం ఏయే సౌకర్యాలు కల్పించాలి, దాని వల్ల ఎటువంటి సత్ఫలితాలు ఉన్నాయనేది అధ్యయనం చేయాలి.

ప్రపంచవ్యాప్త పోకడ నేపథ్యంలో సైకిల్ వ్యాపారం వృద్ధి చెందుతున్నది. ఈ రంగంలో తెలంగాణ ముందడుగు వేయవచ్చు. పలు సైకిల్ కంపెనీలు పదిహేను నుంచి ఇరవై శాతం మేర ధరలు పెంచాయి. సైక్లిస్టుల వస్తువులకు ఎంతో డిమాండ్ ఉన్నది.

# తెలుగును ప్రజల భాషగా తీర్చిదిద్దిన దార్శనికుడు గిడుగు



మొదటి పేజీ తరువాయి :

బహుభాషా శాస్త్రవేత్త,చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాదని ప్రశంసించారు. అదే విధంగా దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు హాకీమాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం కూడా ఈరోజే నని చెప్తూ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో భారత దేశానికి మూడు సార్లు స్వర్ణపతకం సాధించారన్నారు. క్రీడలతోనే ఆరోగ్యం వుంటుందని, ఆరోగ్యమే మహా భాగమని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు తప్పని సరిగా క్రీడలు, ఆటలు లో ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో స్వర్ణ,రజత, కాంస్య పతకాలు సాధించిన గ్రామీణ క్రీడాకారులకు వరుసగా రూ. 5,4,3 లక్షలు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక బహుమతి గా అందిస్తామని తెలిపారు.

అధికార భాషా సంఘం అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషతో పాటు తెలుగు జాతినీ కాపాడారని, వారికి కందుకూరి, గురజాడ, తాపీ ధర్మారావు జత కలిశారని తెలిపారు. స్వర్గీయ వై. యస్.రాజశేఖరరెడ్డి తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా తీసుకువచ్చారని తెలిపారు. అదే విధంగా స్వర్గీయ ఎన్.టి.రామారావు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్యాలయాల్లో తెలుగు తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని వెల్లడించారు. నాగరికత అభివృద్ధి చెందుతున్న కాలక్రమంలో తెలుగు భాషను ప్రజలవద్దకు తీసుకువచ్చి సజీవం చేశారని ప్రశంసించారు. గిడుగు గిరిజనులైన సవర భాష నేర్చుకుని సవరలకు విద్యాదానం చేశారని తెలిపారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ మనిషి మాట్లాడింది మొదలు భాష వుంటుందని, భాష భావాలను తెలియ పరచేందుకు ఉపయోగ పడుతుందన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషను గూర్చి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని గా పేర్కొన్నారు. దేశంలో అనేక భాషలున్నాయిని, భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. గిడుగువారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుందన్నారు. విద్యాలయాలలో వాడుకభాషతో అక్షరాస్యత పెరిగిందని, పత్రికలు, పాఠకులు ఎక్కువయ్యాయని చెప్పారు. తెలుగు అధికారభాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కిందని, గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందిని తెలిపారు. ఈ సమావేశంలో విఎమ్ఆర్ డిఏ కమిషనర్ పి.కోటేశ్వరరావు, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ ,రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి అధ్యక్షులు వంగపండు ఉష ప్రసంగించారు.

అనంతరం ఆచార్యయార్లగడ్డ, వంగపండు ఉష, చందు సుబ్బారావు, దేవిశ్రీ, లను, ప్రముఖ క్రీడాకారులను సన్మానించారు. అంతకు ముందు మంత్రి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టరు వినయ్ చంద్ రామకృష్ణా బీచ్ లో గల తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గల మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు.

ఈ కార్యక్రమంలో వియమ్ఆర్ డిఏ కమిషనర్ పి.కోటేశ్వరరావు, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, జిల్లా సాంస్కృతిక సంఘం కన్వీనర్, డిడి సమాచార శాఖ వి.మణిరామ్, సెట్విన్ సిఈఓ ప్రసాదరావు, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి అధ్యక్షులు వంగపండు ఉష, వంశీకృష్ణయాదవ్, ఎ.విజయనిర్మల, కె.కె.రాజు, పలువురు కళాకారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధానంలో శ్రీ సత్య దేవుని ప్రాకార సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ భక్తుల నామస్మరణతో మంగళవాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు అలాగే భాద్రపద మాసం శనివారం ఏకాదశి కావడంతో శ్రీ స్వామి వారి వ్రతం దర్శనార్థం భక్తులు వేలాదిగా తరలి వచ్చారు నిన్నటి వరకు నిర్మానుష్యంగా ఉండే శ్రీ సత్య దేవుని ఆలయం శనివారం భక్తులతో కళకళలాడింది. ఈ ప్రాకారసేవా కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు బులుసు. సుబ్రహ్మణ్య శర్మ పరిచారకుడు సర్వారాయుడు ఆలయ ఏఈవో భ్రమరాంబ, సూపర్డెంట్ లక్ష్మణ స్వామి టెంపుల్ ఇన్స్పెక్టర్ వెదురుపాక సత్య నారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాంగం


మాసం : భాద్రపద; తిథి :ద్వాదశి ఉ.9.05; ఉత్తరాషాడ ప.3.32; రా.వ.7.35ల 9.13.

ఆదివారం 30-08-2020

**మేషం** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం**: కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయట పడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

## ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# గోవాడ సుగర్స్ బె గాస్ లో అగ్ని ప్రమాదం

**- సకాలంలో స్పందించిన అధికారులు, కార్మికులు, అగ్నిమాపక సిబ్బంది - తప్పిన ప్రమాదం**


గోవాడ సుగర్స్ లో అగ్నిప్రమాదంలో దగ్ధమైన బె గాస్

చోడవరం : చోడవరం సహకార చక్కెర కర్మాగారం బె గాస్ లో శనివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సకాలంలో ప్రమాదాన్ని గుర్తించిన ఫ్యాక్టరీ అధి కారులు, కార్మికులు తక్షణం స్పందించి మంటలు అదుపు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, చోడవరం అగ్నిమాపక శాఖకు సమా చారం అందించడంతో అగ్ని మాపక శకటం తో చేరుకున్న సిబ్బంది మంటలను ఇతర చోట్ల కు వ్యాపించకుండా నివారించారు. చెరకు పిప్పి ఎక్కువగా నిలువ ఉండడంతో పాటు, శనివారం ఎండ వేడిమి ఉండడంతో మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు ఎగసి పడి ప్రమాదం చోటు చేసుకుని ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఫ్యాక్టరీ ఉన్నతాధికారుల తో పాటు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ నాయకులు రాయి సూరిబాబు, శరగడం రాము నాయుడు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

# తెలుగుతల్లికి... క్షీరాభిషేకం



అనకాపల్లి : స్దానకి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్, వైసీపీ పట్టణ పార్టీ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రోత్సహంతో వైసీపీ నాయకులు దాడి హరిబాబు, ఆడారి శ్రీనివాసరావు ఆద్వర్యంలో శనివారం స్దానిక రింగ్‌రోడ్ జంక్షన్‌లో తెలుగుతల్లి విగ్రహం వద్ద తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పట్టణ సిఐ భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్ వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు పాల్గొని తెలుగుతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్య క్రమంలో విల్లూరి బాల, బొడ్డేడ శేషు, పెతకంశెట్టి గోపి, విల్లూరి ప్రసాద్, కొణతాల గోవింద, బుద్ధ నారాయణరావు, వంశీ, నిఖిల్, త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్, జేఈఈ పరీక్షలను వెంటనే వాయిదా వేయాలి



భీమునిపట్నం : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పిలుపు మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టరు శైలజనాధ్ పిలుపు మేరకు...

స్పీక్ అప్ ఫర్ స్టూడెంట్స్ సేఫ్టీ హాస్టాగ్ ఉప యోగించి విద్యార్థులకు ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని భీమిలి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తెడ్డు రామదాసు అన్నారు.

ఈ దేశానికి యువత దిసనిర్దేశంను చూపగలరని, అటువంటి వారి బాధ్యత ను విస్మ రించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత కరోన మహమ్మారి విజృంభన సమయంలో పిల్లల తల్లి దండ్రులు భయాం దోళనలు మోడీ కి అర్థం కావడం లేదని, ఇప్పటి దేశము 70 వేల మందిని పోగొట్టుకున్నది.

కేంద్ర ప్రభుత్వం వెంటనే యువత సంక్షేమాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకుని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

# దళితులపై పెచ్చుమీరుతున్న దాడులు

**- మండిపడుతున్న దళిత సంఘాలు - దేవరాపల్లిలో భారీ నిరసన**




దేవరాపల్లి : రాష్ట్రంలో దళితులపై దాడులు పెచ్చుమీరు తున్నాయని దళిత సంఘాల నాయకులు మండిపడుతున్నారు. జిల్లాలోని పెందుర్తి సమీపంలో శుక్రవారం జరిగిన దళిత యువకుడి శిరోముండనం ఘటనను అంబేద్కర్ యూత్ సంఘం, సిపిఎం, గిరిజన సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ, నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలు వద్ద శనివారం భారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం నాయకులు సి హెచ్. రాజు మాట్లాడుతూ జిల్లాలోని సుజాత నగర్ ప్రాంతానికి చెందిన సినీ నిర్మాత నూతననాయుడు శ్రీకాంత్ అనే దళిత యువకుడి పై సెల్ ఫోన్ దొంగిలించాడన్న నెపంతో అతడిని చితకబాది, శిరోముండనం చేసిన ఘటన హేయమైన చర్యేనన్నారు. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక దళిత యువకుడికి పోలీస్ స్టేషన్ లో శిరోముండనం చేసిన సంఘటన మరవక ముందే విశాఖపట్నం జిల్లాలో ఇటువంటి పరిస్థితి నెలకొనడం దారుణమన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా దళిత, గిరిజనులపై దాడులు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంఘటన పై రాష్ట్రపతి, సీఎం వై ఎస్. జగన్మోహనరెడ్డి స్పందించిన దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరుగుతూనే ఉండడం చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎటుపోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోని, ఎస్ సి, ఎస్ టి అత్యాచారం నిరోధిక చట్టాన్ని ప్రభుత్వం పటిష్టం గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీగా నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సబ్బవరపు రాజుబాబు, ఉల్లి శ్రీను, వెలుసురి అప్పారావు, కాటపల్లి దేముడు, పోటీల చంటి తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న కరోనా కేసులు

**- వేచలంలో 4, దేవరాపల్లిలో 2 పాజిటివ్ నమోదు**

దేవరాపల్లి : మండలంలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టలేదు. దేవరాపల్లి, వేచలం పి హెచ్ సి ల పరిధిలో పాజిటివ్ కేసులు రోజురోజుకి పెరగడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

తాజాగా వేచలం పి హెచ్ సి పరిధిలో నాలుగు కేసులు రాగా, దేవరాపల్లిలో మరో రెండు కేసులు నమోద య్యాయి. వీరిని హెూమ్ క్వారెంటెన్ లో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. పాజిటివ్ కేసులున్న ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు బ్లీచింగ్ చల్లి, పరిసరాలను శుభ్ర పరిచారు.



## పులివెందులలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్



పులివెందుల : పులివెందులను మోడల్ టౌన్‌గా రూపొందిం చడంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే పులివెందుల శివారు పోలేపల్లి సమీపంలో హెలిప్యాడ్ వద్ద దాదాపు ఆరు ఎకరాలలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవల ప్మెంట్ కేంద్రం కు సంబంధించి పాడా ఓఎస్డి అనిల్ కుమార్, తాసిల్దారులతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేశారు. నిరుద్యోగ యువతలో నైపుణ్యా భివృద్ధి పెంపొందించడంలో ఈ సంస్థ ఏర్పాటు కీలకం కానుంది. స్థానిక యువతకు అలాగే జిల్లాలోని యువతకు ఈ కేంద్రం ఏర్పాటు ఒక వరం అవుతుంది. త్వరలోనే ఈ కేంద్రం కు శంకు స్థాపన చేయడానికి అవసరమైన చర్యలను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపడుతోంది. నైపుణ్యాభివృద్ధి సంస్థ కు అవసరమైన స్థలాన్ని, వాటి బౌండరీస్ ను, మ్యాపులను కలెక్టర్ పరిశీలించి ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హెలిప్యాడ్ ను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల తాసిల్దార్, వీఆర్వోలు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

**సామాజిక సేవలో భాగంగా స్ఫూర్తి అనాథ ఆశ్రమం లో పిల్లలు కి స్పందన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. ఎందరో అనాథ పిల్లలు కి సేవ చేస్తున్న స్ఫూర్తి అనాథ ఆశ్రమం ఫౌండర్ రాజేశ్‌ని స్పందన సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పందన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు. రీసు. అనూరాధ, సభ్యులు అంజలి, సూరాడ. గీత రీసు. నూకరత్నం, పద్మ పాల్గొన్నారు.**




# దేవస్థానం నందు పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి జీతం ఇవ్వాలని ఈవోకు వినతిపత్రం సమర్పణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు పనిచేయు అర్చకులు మరియు సిబ్బంది శనివారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు మార్చి-2020 నుంచి జూలై-2020 వరకు వాయిదా వేసిన 50% జీతభత్యాలను ఇప్పించవలసినదిగాను మరియు ఆగస్టు- 2020 నెల నుండి పూర్తి జీతం ఇప్పించ వలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

# సత్యదేవుని గోల్డ్ కోటెడ్ వెండి పుష్పములు బహూకరణ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యో క్షత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ వారికి రాజమహేంద్రవరం వాస్త వ్యులు గంటా సూర్య ప్రకాష్ శ్రీమతి సత్య కుమారి దంపతులు గోల్డ్ కోటింగ్ తో తయారు చేయంచిన 21 వెండి పుష్పములు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావుకు అంద జేశారు. ఈ సందర్భంగా ఈవో త్రినాధరావు వారిని అభినందించారు.



# ప్రభుత్వభూములు ఆక్రమణదారులుపై చర్యలు తీసుకుంటామనటం హాస్యాస్పదం

**- గతంలో భూ అక్రమణనుల పై వేసిన రెండు సిట్ కమిటీలు బుట్టదాఖాలు చేసిన ప్రభుత్వం**
**- భూ ఆక్రమణ దార్లు అస్తులు కాపాడుకోవడం కోసమే పార్టీ ఫిరాయింపులు**
**- భూకబ్జాదార్లుకు అశ్రమం ఇచ్చింది కూడా ఈ ప్రభుత్వమే**
**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న ఆరోపణ**



దేవరాపల్లి : ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రకటనలు చేయడం మోసపూరిత మైనదని వ్యవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా కమిటీ పేర్కొంది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. గతంలో తెలుగుదేశం పార్టి అదికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి ఆందోళన పలితంగా జిల్లాలో భూఆక్రమణ దారునిపై ధర్యాప్తుకోసం సిట్ కమిటీ వేయడం జరిగిందని, దీన్ని ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేయలేక ఈ ప్రభుత్వం మరో సిట్ కమిటీ వేసుకోని భూఅక్రమణ దారులు నుండి సెంటు భూమి కూడా తీసు కోలెక పోయిందని తెలిపారు. రెండు సిట్ కమిటీలు బుట్టదాఖాలు కావడానికి ఈ ప్రభుత్వంమే కారణమన్నారు. గతంలో భూఆక్రమణ దారులు అందరూ తెలుగుదేశం పార్టి నుండి వైసీపీ పార్టీలోకి భూములు రక్షించు కోవాడానికి పార్టీలు పీరాయింపులు చేసిన వారేనని, వారికి మాత్రమే ఈ ప్రభుత్వం అశ్రమిస్తుందని అటువంటప్పుడు వారి పార్టీలలో ఉన్న వారిపై ఏమి చర్యలు తీసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. 22 ఏలో ఉన్న ప్రభుత్వ భూములన్ని కబ్జాలు గురి అవుతున్నాయని తెలిపారు.జిల్లా అధికారులు భూసమస్యలు ఫిర్యాదులు తగ్గాయని చేప్పడం హస్యస్పదం అన్నారు. ఫిర్యాదు దారుని అర్జీలపై అధికారులు చర్యలు తీసుకుకోక పోతే పిర్యాదులు ఎలా చేస్తారని ఆన్నారు. సమమస్యల పరిష్కారం అవ్వనప్పుడు ఫిర్యాదులు చేసి పలితమేముందని తెలిపారు. కోర్టు ల్లో ఉన్న కేసులుకు కౌంటర్లు ధాఖాలు చేస్తామని అధికారులు కోత్తగా చేబుతున్నారని, ఎన్నిసార్లు దాఖాలు చేసిన భూకబ్జాదార్లు ప్రభుత్వాన్ని ,ఆదికారులను మూడు చేరువులు నీళ్లు తాగిస్తున్నారని తెలిపారు. జిల్లా లోని ఇప్పటికే సబ్బవరం, పెందుర్తి, అనకాపల్లి, చోడవరం, దేవరాపల్లి, నక్కపల్లి, యలమంచిలి, అచ్చుతాపురం, గోలుగోండ, నర్సీపట్నం, కోటవురట్ల, రావికమతం ,రోలుగుంట లాంటి ముఖ్యమైన మండలాల్లో వేలాది ఏకారాలు భూ కబ్జాలు చేసి ప్రభుత్వన్ని కోర్టులు చుట్టు తిప్పుతున్నారని అన్నారు. పేదలు చేతిలో ఉన్న ఎసైన్డ్ భూములు సైతం 99 సంవత్సరాల లీజులు పేరు చేప్పి పేదలు నుండి లాగేసు కుంటున్నారని తెలిపారు. దేవరాపల్లి లాంటి మండల కేంద్రాలు అభివృద్ధి అవ్వకపోవ డానికి కారణం అధికారపార్టీ లో ఉన్న భూకబ్జా దారులు వలనేనని అన్నారు. ఒకప్పుడు నవోదయ పాఠశాల స్థలం లేదంటే అ స్కూలు కోమ్మాదికి వెళ్ళిపోయిందని, తరువాత మోడల్ స్కూలుకు, స్పోర్టు స్కూలుకు స్థలాలు లేవని కాబ్జాదారులు అధికారులు చేత రిపోర్టు లు వ్రాయించడం వలనే పాఠశాలలు, ప్రభుత్వం కట్టలేక పోయిందని అన్నారు. ప్రస్తుతం ఐదు ఎకారాలు స్థలం లేక నే డిగ్రీ కాలేజీ కట్టలేక పోతున్నామని, ప్రజాప్రతినిధులు చేబున్నారని తెలిపారు, భూములన్ని కాబ్జాదారులు చేతుల్లో ఉంటే భూములు ప్రభుత్వం అబివృద్ధికి స్థలాలు ఎక్కడ నుండి వస్తాయని వెంకన్న ప్రశ్నించారు. ఇది జిల్లాలోని దేవరాపల్లి మండలం ఒక ఉదాహరణ మాత్రమే నని, వి మాడుగుల మండలకేంధ్రం లో ఏన్ని ఎకారాలు ప్రభుత్వ భూములు ఉన్న డీగ్రీకాలేజికి స్థలం లేక జూనియర్ కాలేజీ లోనే డీగ్రీకాలేజి నడప వలసి వస్తుందని అన్నారు. అన్ని మండల కేంధ్రాల్లోను ముఖ్యపట్టణాల్లోను ఇదే పరిస్థితి ఉందని గతంలో వ్వవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా కమిటీ తలుపున భూ కాబ్జాదారులు జాబితాలు, అధికారులు కు ఇచ్చామని ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం లో కదలిక వచ్చి ఆధికారులు ప్రభుత్వం భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటామని చేప్పడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం స్వాగతిస్తుందని ఇప్పటికైన చిత్తశుద్ధితో దర్యాప్తులు జరిపి రాజకీయాలుకు ,తలవగ్గ కుండా భూకబ్జాదార్లు పై చర్యలు తీసుకోని భూములు స్వాధీనం చేసుకోని, భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# 2400 లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం

## మూడు కేసులు నమోదు



పెద్దాపురం : ఎస్ఇబి స్టేషన్ పరిధిలో పెద్దాపురం స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో టీమ్‌లు రంగంపేట మండల పరిధిలో దాడులు నిర్వహించి వెంకటాపురం గ్రామ పరిధిలో సారాయి కాపు నకు నిల్వ ఉంచిన 2400 లీటర్ల పులసిన బెల్లపు ఊటను మూడు వేర్వేరు ప్రదేశాల్లో కనుగొని ధ్వంసం చేసి మూడు కేసులు నమోదు చేయడమైనది.

ఈ దాడుల్లో పెద్దాపురం ఎస్ఇబి ఎస్‌హెచ్‌ఓ ఎం.కె.దాస్, ఎస్ఐలు జె.విజయ కుమార్. కె.తాతారెడ్డి ఎస్ఐ తదితర సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# ఘనంగా డిఫెన్స్ అకాడమీ గణేష్ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న డిఫెన్స్ అకాడమీ పుల్లేటి గణేష్, ప్రేమ సమాజం రాజు తదితరులు

చోడవరం : స్థానిక డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు పుల్లేటి గణేష్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం సోను సూద్ గణేష్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

పేదలకు బట్టలు పంపిణీ, ఫేస్ మాస్కులు, శానిటైజర్ లు పంపిణీ చేయడంతో పాటు స్థానిక ప్రేమ సమాజం లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారికి అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం రాజు, కొడమంచిలి చలపతిరావు, అకాడమీ విద్యార్థులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



పెద్దాపురం : శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 90 రోజులకు గాను 3,79, 516/- ఇందు ఆలయం చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ, వి.ఎల్.ఎన్.రెడ్డి తనిఖిదారు, కాకినాడ, ఆలయ వేద పండితులు, ఆసాదులు, దేవ స్థానం సిబ్బంది పాల్గొని, సామాజిక దూరమును పాటిస్తూ, విధిగా మాస్కులను, చేతి గ్లోజ్‌లను, శానిటైజర్ లను ఉపయోగించి లెక్కించుట జరిగినది.

## ప్రముఖ నాసికోద్యమ నాయకులు జయగోపాల్ సతీమణి శారద అకాల మరణం



కంచరపాలెం : ప్రముఖ నాస్తిక ఉద్యమ నాయకులు, భారత నాస్తిక సమాజం, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ సతీమణి జె.శారద తీవ్ర అనారోగ్యంతో శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. భారతదేశంలోని నెలకొని ఉన్న మూఢనమ్మకాలను అరికట్టాలని భావించి శాస్త్రీయ దృక్పథంతో 1972లో భారత నాస్తిక సమాజం ఏర్పాటుకు భర్త డాక్టర్ జయ గోపాల్ తో పాటు ఆమె కూడా కృషి చేశారు. అదేవిధంగా విద్యార్థుల్లో వాస్తవికతను పెంపొందించాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్( ఎస్ ఎస్ ఎఫ్) స్థాపనకు శారదా చేసిన కృషి మరువలేనిదని భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు వై.నూకరాజు ఈ సందర్భంగా తెలిపారు. బాణామతి చేతబడి చిల్లంగి వంటి మూఢ నమ్మకాలతో పాటు స్వామీజీలు బాబాలు చేసే మోసాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచడంలో శారదా విశేష కృషి చేశారన్నారు. వారి కుటుంబానికి ఈ సందర్భంగా సానుభూతి తెలియజేస్తున్నటు శనివారం పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. శారద మృతికి పలువురు ప్రజా పౌరహక్కుల సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేశారు.

# మెడికల్ సిబ్బందికి అండగా సంకల్పం సంజీవని





అన్నవరం : అవసరంలో ఉన్న ప్రతీ పేదవానికీఅక్షరం-ఆరోగ్యం-ఆనందం పంచాలన్న ఉన్నతమైన ఆశయంతో ప్రారంభమైన ' లిసంకల్పంలి' అనే సంస్థ కొవిడ్ బాధితులకు ఆసరాగా ఉండేందుకు ' లిసంజీవనిలి ' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా తుని గవర్నమెంటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరోనా బాధితులని కలిసి మనో ధైర్యం కల్పించి, కరోనా నియంత్రణలో ఆవిరి పట్టడం వలన కలిగే ప్రయోజనాలను వివరించి, తమ వంతు సహాయంగా ప్రభుత్వ ఆసుపత్రికి 36 స్టీమ్ మెషీన్ లను, సిబ్బందికి ఫేస్ షీల్డ్ లను డొనేట్ చేయడం జరిగింది. ఇంతే కాకుండా ఈ లిసంకల్పం సంజీవినిలి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో కరోనా బాధితులకి సేవ లందిస్తున్న ఆశా వర్కర్లకి మాస్కులు, చేతి గ్లోవ్స్, ఫేస్ షీల్డ్ లు, శానిటైజర్ లతో పాటు స్టీమ్ మెషీన్ లను కూడా త్వరలో అందిస్తున్నట్లు ఆ సంస్థ సభ్యులు తెలియజేశారు. ఉద్యోగ రీత్యా ఇంటింటికీ వెళ్లి, బాధితులకు ధైర్యం చెప్పి సహకరించే మెడికల్ సిబ్బందిని, తద్వారా వారి వార్డుని, గ్రామాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకొనే విధంగా సంకల్పం సంస్థ సభ్యులు నివసించే సుమారు 100 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా మెడికల్ సిబ్బందిని, యువతను చైతన్యపరచడమే సంకల్ప ప్రథమ ఉద్దేశ్యమని సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పార్థసారథి , కోశాధికారి దొరబాబు మరియు సోమిన శ్రీరామ్, భాస్కర్, కళ్యాణ్, యితర సంకల్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ క్రీడాదినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవాలు



పెద్దాపురం : రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు 'ధ్యాన్ చంద్' పుట్టిన రోజును పురుష్కరించుకుని జరుపుకునే క్రీడాదినోత్సవాన్ని, అదేవిధంగా వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు అయిన గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకునే "మాతృభాషా" దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అనివార్య కారణాల కారణంగా ఈ సభకు హాజరు కాలేకపోయిన శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ అయిన శ్రీ సిహెచ్ విజయ్ ప్రకాష్ గారు ఆన్ లైన్ ద్వారా మాట్లాడుతూ ధ్యాన్ చంద్ తన స్కోరింగ్ విన్యాసాలతో ఒలింపిక్ లో మూడు బంగారు పతకాలు సాధించాడు అని, పద్మభూషణ్ పురస్కారంతో గౌరవింపబడి గొప్ప క్రీడాకారుడిగా పేరుతెచ్చుకున్న ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ఈ క్రీడాదినోత్సవం జరుపుకుంటున్నామని అందుకే శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలలో చదువుతో పాటుగా క్రీడలకు కూడా సమప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యవహారిక భాష కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన గిడుగు రామమూర్తిగారు మన అందరికి ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ సంతానంగారు ప్రకాష్ సినర్జీ పాఠశాల ఆవరణలో ఉన్న ధ్యాన్‌చంద్ ప్రతిమకు, అదేవిధంగా గిడుగు వెంకటరామమూర్తి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ మొదట ఆటగానిగా తర్వాత కెప్టెన్ గా గుర్తించబడ్డారని ఆయన పుట్టిన రోజు అయిన ఈ రోజును క్రీడాదినోత్సవంగా జరుపుకుంటూ ఉత్తమ క్రీడాకారులకు, శిక్షకులకు అవార్డులు ఇచ్చి గౌరవిస్తారని పేర్కొన్నారు. శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఆటలకు కూడా ప్రముఖ స్థానం ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు అయిన ప్రసాద్ గారు అలాగే తెలుగు ఉపాధ్యాయులు అయిన నరసింహారావుగారు కూడా మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంకా పాఠశాల అకాడమిక్ %డ% కల్చరల్ కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని లైవ్ ద్వారా విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చూడడం జరిగింది.

# బోర్‌వెల్స్ ప్రారంభించిన గొల్లవిల్లి



అనకాపల్లి : కశింకోట మండలంలోని మోసయ్యపేట గోకివానిపాలెం గ్రామాల్లో శనివారం చేతిబోర్లను ప్రారంభించారు. అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మంజూరు చేసిన నిధులతో ఏర్పాటు చేసిన, బోర్‌వెల్స్‌ను వైసీపీ నాయకులు గొల్లవిల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిమ్మదల రమేష్ నాయుడు, ఎం. రమణ, భూలోకనాయుడు, గోవింద్, చిరంజీవి పాత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దళిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటు - దళిత నాయకులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో దళిత నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులకు జరిగిన అన్యాయము పై పుస్తకాన్ని ఆవిస్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటివరకు రాష్ట్రంలో దళిత సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాకుండా దళితులపై దాడులు రాష్ట్ర చరిత్రలో లేనంత గా జరగడం సిగ్గుచేటని ప్రత్తిపాడు నియోజకవర్గం దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు " దళితులపై దమనకాండ, దళిత ద్రోహి జగన్ రెడ్డి అనే పుస్తకాన్ని శనివారం స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. అలాగే డాక్టర్.సుధాకర్ ఉదంతం మొదలుకొని నేటి కర్రి.శ్రీకాంత్ శిరోమండనం పెందుర్తిలో జరిగిన సంఘటన వరకు రాష్ట్రంలో దళితులపై దాడులు,హింసాత్మాక ఘటనలు,అత్యాచారాలు పెరిగిపోవడం సిగ్గుచేటని వారు వాపోయారు.గతంలో మునుపెన్నడూ ఏ ముఖ్యమంత్రి హయాంలో జరగని ఉదంతాలు జరుగుతున్నా సరే నేటి ముఖ్యమంత్రి దళిత ఓట్లతో గద్దెనెక్కి ఈ రోజు వాళ్లపై జరుగుతున్న దాడులపై చోద్యం చూడటం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. భవిష్యత్తులో దళితులు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని,తెలుగుదేశం పార్టీ బాధితులకు అండగా ఉంటుందని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం జిల్లా నాయకులు రాజాల. చిట్టిబాబు,సరమర్ల. మధుబాబు,స్థానిక నాయకులు రాయి.శ్రీనివాస్, అమలాపురం.సత్తిబాబు, ఇనకోటి.వీరబాబు,తాడి. శ్రీనివాస్,శ్రీను రాయ్,తాడి. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమాయక గిరిజనులను దోచుకుంటున్న వైసీపీ నేతలు

### బీజేపీ మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు



బీజేపీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు

కొయ్యూరు : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల ఏర్పాటు పేరుతో ఏజెన్సీలో అమాయక గిరిజనులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దోచుకుంటున్నారని బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. విగ్రహాల ఏర్పాటు కోసం చేయూత రూపంలో ఇచ్చినట్టే ఇచ్చి ప్రతి వ్యక్తి వద్ద రూ.1500లు వసూళ్లు జరుగుతున్నాయన్నారు. మహాత్మగాంధీ, కలాం, వివేకా నందుడు, మన్యం వీరులు గంటన్నదొర, మల్లు దొర వంటి వారి మీద లేనిది, వేలం వెర్రితనంతో అత్యుత్సాహంతో ఎక్కడపడితే అక్కడ విపరీతమైన ఖర్చుతో సమయం, సందర్భంగా లేకుండా విగ్రహాల ఏర్పాటు కోసం ప్రజాధనం వృధా అవుతుందన్నారు. రూ. 1500లంటే ఒక గిరిజనుడు ప్రాంతీయ వాతావరణంలో 25 రోజుల జీవనమని, తమ అభిమానులు, ఆరాధ్యులకు విగ్రహాల ఏర్పాటు చేయాలను కున్నప్పుడు వైయస్సార్ పార్టీ వద్ద చాలా అవినీతి సొమ్ము ఉందన్నారు. క్విడ్‌ప్రోకో తెలివితేటలతో, నిస్వార్థ గిరిజనులను దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇలాంటి పనులు మానుకోవాలన్నారు. గిరిజనులకు నిస్వార్థంగా చేయూత అందించాలని, నమ్మకమైన భరోసా, ప్రేమతో కూడిన ఆసరాను కోరుకునే గిరిజనులను దోచుకోవద్దన్నారు.

## వారం రోజుల పాటు ఎంపీడీవో కార్యాలయంకు సెలవు

గొలుగొండ : ఎంపిడిఒ కార్యాలయంలో ఒక ఉద్యోగికి కరోనా పాజిటివ్ రావడంతో వారం రోజుల పాటు కార్యాలయానికి సెలవు ఇవ్వడం జరిగిందని ఎంపిడిఒ డేవిడ్‌రాజు తెలిపారు.

ఈ మేరకు శనివారం శానిటేషన్ పనులు చేపట్టారు...

దీంతో వారం రోజుల పాటు మండల పరిషత్‌లో పలు అవసరాలు కలిగిన లబ్ధిదారులు అత్యవ సరమైతే ఫోన్ ద్వారా సమాచారం తెలుసు కోవాలని తెలిపారు.

## దళిత యువకుడికి పోలీసులే శిరోముండనం చేయడం దారుణం : గంటా నూకరాజు

భీమునిపట్నం : స్థానిక టీడీపి కార్యాలయంలో భీమిలి టీడీపి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూక రాజు మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి దిశగా పయనిస్తున్న దేశం భారతదేశమని, పారిశ్రామికంగా, శాంకేతిక పరంగా ప్రపంచ దేశాలతో పోటీపడి దేశాన్ని అగ్రగామిగా ఉంచాలని మన పాలకులు ప్రయత్నం చేస్తుంటే, కొన్ని కులాలకు చెందిన వ్యక్తులమీద దాడులు జరగడం మంచి పరిణామం కాదని గంటా నూకరాజు అన్నారు. ఈ మధ్యకాలంలో పోలీస్ స్టేషన్లో ఒక దళిత యువకుడికి పోలీసులే శిరోముండనం చూస్తుంటే మనం ఎటువంటి సాంప్రదాయానికి పోతున్నామో అర్థం కావడం లేదని అన్నారు. కుల వివక్ష రాజకీయాలు నశించి, అన్ని వర్గాలకు సమానమైన ప్రాతినిధ్యం ఇచ్చే రోజులు రావాలని ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. పోలీసులు కూడా చాకచక్యంగా వ్యవహరించాలని అన్నారు ఆర్థికంగా, వైజ్ఞానికంగా ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించాలి

## నగర బీజేపీ అధ్యక్షుడు చిట్నీడి



కాకినాడ : నగరంలో కోవిడ్ వైద్యం నిమిత్తం కేటాయించిన ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించాలని కాకినాడ నగర బిజెపి అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ పాత్రికేయులతో మాట్లాడారు. కాకినాడ నగరంలో కోవిడ్ ఆస్పత్రుల యాజమాన్యంకు అవినీతి వైరస్ పట్టుకున్నారు. ఆసుపత్రి యజమాన్యం ధనదాహం వల్ల మరణాలు అధిక సంఖ్యలో సంభవిస్తున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించేందుకు డాక్టర్లుతో కూడిన ఒక కమిటీని సూచించాలని, కోవిడ్ వైద్య నిమిత్తం కేటాయించిన ఆస్పత్రుల్లో వైద్య వివరాలు తెలుసుకునేందుకు ఈ కమిటీ పని చేసుకునేలా వారి కేషీట్లు,వైద్య వివరాలు,ఆహార నియమాలు, బిల్లులు చెల్లింపులు, మౌళిక వసతిపై వంటి వాటిపై సమగ్ర విచారణ జరిపేలా కమిటీకి అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. కోవిడ్ వైద్యానికి లక్ష రూపాయల ఖర్చు దాటిన బిల్లులపై సమీక్షించాలి. 4రోజుల క్రితం కోవిడ్ వైద్యానికి 2లక్షలు వసూలు చేసిన ప్రయివేటు ఆసుపత్రులు ఒక్కసారిగా 6లక్షల రూపాయల చెల్లించాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నాయో విచారణ జరిపిం చాలన్నారు. పరిమితికి మించి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ఆసుపత్రులను సీజ్ చేయాలని కలెక్టర్కు సూచించారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిని కోవిడ్ వైద్య నిమిత్తం ప్రత్యేకంగా కేటాయించినా ప్రయివేట్ ఆస్పత్రులకు వైద్యం నిమిత్తం వెళ్ళడం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నమ్మకమైన వైద్యం కల్పించి ధైర్యాన్ని నింపేలా వైద్యం అందించాలన్నారు.

దీనివల్ల ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం ధన దాహంనకు చాలా వరకు అడ్డుకట్ట వేయ వచ్చని చిట్నీడి సూచించారు. మొబైల్ కోవిడ్ కేంద్రాలను నిర్వ హించి, మరింత మందికి పరీక్షలు నిర్వహించాలని కోరారు. మెడికల్ మాఫియాకు అడ్డాగా కాకినాడ మారకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను శ్రీనివాస్ కోరారు.

# సర్పవరం వాసులకు హోమియో మందులు పంపిణీ



కాకినాడ రూరల్ : కరోనా లాక్ డౌన్ నుండి ఎర్రబాట ఎడిటర్ పితాని రాము సర్పవరం గ్రామంలో ఉన్న ప్రజలకు తనవంతు సహాయాన్ని అందించడం జరుగుతుందని తాజాగా ఆయుష్ కోవిడ్ మందులను పంపిణీ చేస్తున్న పితాని ని ప్రత్యేకంగా అభినందించడం జరుగుతుందని సర్పవరం ప్రత్యేక అధికారి, మండల ఇంజనీరింగు అధికారి శ్రీనివాసరావు అన్నారు.సర్పవరం పంచాయితీ కార్యాలయం వద్ద పితాని రాము అందించిన ఆయుష్ మందు లను కార్యదర్శి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేసారు.గ్రామంలో ఉన్న 5100మంది కుటుంబాలకు హోమియో మందులను పితాని అందించారు.ఈ సందర్భంగా ఎంఇఓ శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా లాక్‌డౌన్ మొదటి నుండి పంచాయితీ సిబ్బందికి, గ్రామస్థులకు మాస్కులు, శానిటైజర్లు, పంపిణీ చేశారన్నారు.అదేవిధంగా గ్రామంలో ఉన్న బ్రాహ్మణులకు కూరగాయలు అందించారన్నారు.ఇప్పుడు గ్రామంలో ఉన్న ప్రజలకు హోమియో మందులను అందించారన్నారు. వీటిని గ్రామ వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తామన్నారు. పత్రిక సంపాదకునిగానే కాకుండా ఇలా సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు

# 16వ రోజు జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన




కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ ఆగస్టు 10 న ప్రారంభించిన ఆందోళన 16వ రోజు కొనసాగించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మహేష్, జ్యోతి లు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలు గా జిజిహెచ్ లో పారిశుధ్య సేవలు అందిస్తున్నామన్నారు. మా కంటే సీనియర్ లు చాలా మంది ఉన్నారన్నారు. అయితే బయట ధరలు పెరుగుతూనే ఉన్నాయి, ఇంటి అద్దెలు పెరుగుతున్నాయి, కానీ తమ జీతాలు పెరగడం లేదన్నారు. రూ.8 వేలతో కాకినాడ నగరంలో ఏవిధంగా జీవించాలో అందరూ ఆలోచించాలన్నారు.జగనన్న వేసిన సచివాలయ పుస్తకంలో ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్‌కు రూ.16వేల జీతం అమలు అవుతుందని రాసారని, తమకు రూ.8వేలే వస్తున్నాయని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు.దయచేసి జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్‌కు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు జరిగే వరకు ఆందోళన కొనసాగుతూనే ఉంటుందన్నారు.ప్రజల పట్ల, పేద రోగుల ప్రాణాల పట్ల బాధ్యత తో విధులకు ఆటంకం లేకుండా ఆందోళన చేస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు ,యూనియన్ నాయకులు కృష్ణవేణి,తలుపులమ్మ, భాగ్యవతి,శారద, శేషు, రమేష్, ఏసు, కళ్యాణ్, శ్రీకాంత్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదలు పాటించడం, గోప్యత ఇంటర్నెట్ వినియోగంలో పాటించాలి

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్



విజయనగరం : రాష్ట్ర పోలీసుశాఖ, సిఐడి విభాగం మరియు సైబరు పీస్ ఫౌండేషను సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఈ రక్షా బంధన్ 4 ఎస్' కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రముఖ సైబరు నిపుణుల సహకారంతో 'డిజిటల్ మర్యాద క్రమం మరియు గోప్యత' అన్న అంశంపై వెబినార్ నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ ప్రపంచంలో ఫేస్‌బుక్, వాట్సాప్‌ను భారతీయులే ఎక్కువగా వినియోగిస్తున్నారన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో మర్యాదలు, గోప్యత పాటించడం చాలా అవసర మన్నారు. 750 కోట్ల ప్రపంచ జనాభాలో 450 కోట్ల మంది ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారని, 396 కోట్లు సోషల్ మీడియాను వినియోగిస్తున్నారన్నారు. సెన్సిటివ్ డేటా అయిన బయో మెట్రిక్, హెల్త్, బ్యాంకులు మన వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారని, ఈ డేటాను వారు ఎక్కడ నిక్షిప్తం చేస్తున్నది, ఎంత వరకు గోప్యతను పాటిస్తున్నది చాలా అవసరమన్నారు. సేకరించిన డేటాను గోప్యతగా ఉంచకపోతే తప్పుగా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. సోషల్ మీడియా వినియోగంతో సమాచారాన్ని సులువుగా ఒకరి నుండి ఒకరికి, ఒకరి నుండి ఎక్కువ మందికి పంపే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కువగా ఇతర ప్రాంతాల్లో సంగ్రహించిన సమాచారాన్ని అవసరం ఉన్నా లేకపోయినా ఇతరులకు సులువుగా పంపుతూ, సైబరు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలా నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇంటర్నెట్ వినియోగంలో చేయాల్సిన, చేయకూడని పనులను, గోప్యత పాటించేందుకు నిబంధనలను నిర్దేశించిందన్నారు. ఎవరైనా ఈ నిబంధనలు పాటించడంలో విఫలమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనే వెసులుబాటును కల్పించిందన్నారు. ప్రజల గోప్యతకు భంగం వాటిల్లుతున్న కారణంగా ఇటీవలన 59 మొబైల్ యాప్స్‌నుబ్యాన్ చెయ్యడం జరిగిందన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో ఇతరులు ఎలానైతే మనతో మర్యాదగా ప్రవర్తించాలని కోరుకుంటామో, అదే విధంగా మనము కూడా ఇతరులతో అంతే మర్యాదగా ప్రవర్తించాలన్నారు. మనము షేర్ చేసే విషయం వాస్తవమా? అవసరమా? లేదా ఎటువంటి సమయంలో పంపుతున్నాము? ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తున్నామా? అన్న విషయాలను పరిశీలించి, అవసరమను కుంటేనే సోషల్ మీడియాలో సమాచారాన్ని షేర్ చెయ్యాలన్నారు. అనవసర విషయాలను, తప్పుడు సమాచారాన్ని, అసందర్భ సమయాల్లో డిజిటల్ ప్రపంచంలోకి పంపినట్లయితే, వాటి వలన ఇతరులకు ఇబ్బందులు తలెత్తుతాయని జిల్లా ఎస్పీ అన్నారు.

# సెప్టెంబన్ 10న ఐఏఎఫ్‌లోకి రఫేల్ యుద్ధ విమానాలు

హైదరాబాద్ : జూలై నెలలో ఫ్రాన్స్ నుంచి భారత్ చేరుకున్న ఐదు రఫేల్ యుద్ధ విమానాలు సెప్టెంబర్ 10 అధికారికంగా వైమానిక దళంలోకి చేరనున్నాయి. సెప్టెంబర్ 10న అంబాలాలోని ఎయిర్ బేస్ లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐదు రఫేల్ జెట్స్‌ను అధికారికంగా ఐఏఎఫ్‌కు అప్పగించనున్నారు. రఫేల్ విమానాలను ఐఎఫ్ఏకు అప్పగించే వేడుకనను ఘనంగా నిర్వహించనున్నట్లు రక్షణ శాఖ అధికారులు పేర్కొన్నారు. అంబాలలో జరిగే కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు త్రివిధ దళాల జనరల్ బిపిన్ రావత్ సహా ఉన్నతస్థాయి సైన్యాధికారులు, ఫ్రాన్స్ రక్షణ మంత్రి ఫ్లోరెన్స్ పార్టీ కూడా పాల్గొననున్నారు. 2016లో 36 రఫేల్? యుద్ధ విమానాల కొనుగోలు కోసం రూ.58వేల కోట్లతో భారత ప్రభుత్వం.. ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

ఇందులో భాగంగా తొలిదశలో జూలై 29న అంబాలా వైమానిక స్థావరానికి ఐదు రఫేల్ యుద్ధ విమానాలు చేరుకున్నాయి. అక్టోబర్‌లో రెండో విడతలో నాలుగు యుద్ధ విమానాలు రానున్నాయి. గగనతంలో వేగంగా ప్రయాణిస్తూ, భూమి మీద ఉన్న టార్గెట్లను కచ్చితత్వంతో ఛేదించడం, ఎయిర్ టూ ఎయిర్ ఫైట్ లోనూ ధీటుగా వ్యవహరించడం, దీర్ఘ శ్రేణి రాకెట్లను కూడా మోసుకెళ్లే సామర్థ్యం తదితర ప్రత్యేకతలు రఫేల్ సొంతం. చైనా సరిహద్దులో ఉద్రిక్తతలు ఎంతకీ తగ్గకపోవడం, ఎల్ఏసీ వెంబడి చైనా యుద్ధ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న సమయంలో ఎయిర్ ఫోర్స్‌లోకి రఫేల్ విమానాలు చేరుతుండడం భారత వాయుసేనకు బలం చేకూర్చినట్లవుతుందని రక్షణ రంగం నిపుణులు పేర్కొంటున్నారు.

# అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు



విశాఖపట్నం సిటీ : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిదిలో గారిపేట గ్రామమ్, వెల్లంకి పంచాయతి లో డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ , లా & ఆర్డర్ -1 విశాఖపట్నం సిటీ. వారికీ రాబడిన సమాచారం పై ఎస్ ఐ ఖగేశ్వర రావు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ వారు మరియు ఆనందపురం ఇన్స్పెక్టర్ వై రవి మరియు వారి సిబ్బంది పై స్తలం వద్ద హైదరాబాదు నుండి విశాఖపట్నం నాకు అక్రమ మద్యం తరలిస్తున్న ఈ క్రింద తెలిపిన ఇద్దరు వ్యక్తులు ను పట్టి కొని వారి వద్ద నుండి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. వారి పేర్లు 1) ముద్దాడ రాంబాబు, తండ్రి సోంబాబు వయసు-34; యాదవ కులం 5/0 పెద్దిపాలెం, ఆనందపురం విశాఖపట్నం 2) ఒనుము సన్యాసి ఏ సన్నీ, తండ్రి సన్యాసి, వయసు-42; శెట్టిబలిజ కులం బాలాజీనగర్, తగరపువలస, భీమిలి. అనువారిని పట్టుకొని మద్యం ఎలా మీకు వచ్చినది అని ప్రశ్నించగా వారు మాకు హైదరాబాదు నుండి శేఖర్ రెడ్డి అను ఆసామి ద్వార తక్కువ ధరకు మద్యం కొని వాటిని అక్కడ నుండి విశాఖపట్నం తీసుకోని వచ్చి ఎక్కువ ధరకు ఇక్కడ వివిధ వ్యక్తులుకు అమ్ముతున్నామని చెప్పినారు అదే విదంగా తేది 26.08.20 తారికున 80 కేసులు మద్యం కొని హైదరాబాదు నుండి విశాఖపట్నం తెచ్చినారు వాటిలో కొన్నింటిన అమ్మి వేయగా ఈ క్రింది తెలిపిన వాటితో పట్టుబడినారు వాటి వివరములు క్రింద తెలిపిన విదం గా తెలపడం అయినది.

రాయల్ స్టాగ్ విస్కీ - 750 ml 7x12 = 84 బోటల్స్ డౌన్ టౌన్ విస్కీ - 180 డైమోండ్ విస్కీ 180-96 మరియు విడిగా 180 ఎంఎల్, 134 బాటిల్స్ మొత్తంగా 1130 బోట్టల్స్( సుమారుగా మూడు లక్ష ల రూపాయలు విలువ గలవి ) ను ముద్దయులు వద్ద మద్యం తో పాటుగా రెండు మొబైల్ ఫోన్స్ మరియు ఒక ద్వి చక్ర వాహనము ను స్వాధీనం చేసుకొని వారిపై ఆనందపురం Cr no 478/2020 U/S 34(A) AP excise act గా కేసు నమోదు చేసి శనివారం ముద్దాయిలును రిమాండ్ నకు తరలించడమైనది.

# సైబరాబాద్‌లో అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



హైదరాబాద్: పదిమంది సభ్యుల అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను సైబాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ముఠా సభ్యులను సైబరాబాద్ సీపీ సజ్జన్నార్ మీడియా ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ముఠా సభ్యులపై ఇప్పటికే పలు కేసులున్నాయని చెప్పారు. నగరంలోని జగద్గిరిగుట్టలోని అంబేద్కర్ కాలనీలో దొంగలు షెల్టర్ తీసుకున్నారని వెల్లడించారు. ముఠా సభ్యులు దొంగతనాల్లో ఆరితేరారని చెప్పారు. చోరీకి పాల్పడే ప్రాంతాన్ని ముందే క్షుణ్ణంగా పరిశీలిస్తారని చెప్పారు. నేరం చేసే ప్రయత్నంలో ఆయుధాలు ఉపయోగిస్తారని, చోరీ సమయంలో అడ్డువచ్చేవారిని చంపేందుకైనా వెనుకాడరని అన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో వీరు నేరాలకు పాల్పడ్డారని, వాటిపై ఇంకా విచారించాల్సి ఉన్నదని చెప్పారు. వారి నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

# చెన్నైకి మరో షాక్..ఐపీఎల్ నుంచి సురేశ్ రైనా ఔట్




దుబాయ్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) 13వ సీజన్ కోసం సాధన మొదలెట్టేందుకు సిద్ధమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) జట్టుకు మరో షాక్ తగిలింది. చెన్నై సీనియర్ ఆల్‌రౌండర్ సురేశ్ రైనా ఐపీఎల్-2020 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రైనా వ్యక్తిగత కారణాలతో తప్పుకున్నాడని, రాబోయే సీజన్‌కు అందుబాటులో ఉండడని టీమ్ సీఈవో కేఎస్ విశ్వనాథన్ ధ్రువీకరించారు. 'సురేశ్ రైనా వ్యక్తిగత కారణాల వల్ల భారత్‌కు తిరిగొచ్చేశాడు. ఈ సీజన్ మొత్తానికి అతడు అందుబాటులో ఉండడు. ఈ సమయంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సురేశ్ రైనాతో పాటు అతని కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉంటుందని' చెన్నై ఫ్రాంఛైజీ పేర్కొంది. చెన్నై జట్టులో ఇప్పటికే 10 మంది సభ్యులకు కరోనా వైరస్ సోకినట్లు తెలిసింది.

# ప్రపంచ రాజకీయ వ్యవస్థలో భారత్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది

## : కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్



ఢిల్లీ : ఆర్థిక, విపత్తు నష్ట నివారణ (డిఆర్ఎం) పరంగా ప్రపంచ రాజకీయ వ్యవస్థలో భారత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్ తెలిపారు. ఉత్సాహవంతమైన, దార్శనికతతో కూడిన ప్రధాన నరేంద్ర మోడీ డిఆర్ఎం కు సంబంధించిన 10 సూత్రాల అజెండాను ప్రముఖంగా ప్రస్తావించారు. శాస్త్ర సాంకేతికత వల్ల చేకూరే లాభాన్ని వినియోగించుకుంటూనే, వాతావరణ నష్ట నివారణ కు మూలమైన విపత్తు సంబంధిత సమస్యల విషయంలో కలిసి పనిచేసేందుకు విశ్వవిద్యాలయాలతో ఒక నెట్‌వర్క్ ను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. మన మాతృభూమిలో చిట్టచివరి వరకు అనుసంధానమైన మైలురాయి వరకు శాస్త్ర సాంకేతిక ఫలాలు అందేలా నైపుణ్యాలను ప్రోత్సహించాలని కేంద్ర సహాయ మంత్రి రాయ్ అన్నారు. శాస్త్ర సాంకేతిక వ్యవహారాల శాఖ (డిఎస్టి), జాతీయ విపత్తు నివారణ సంస్థ (ఎన్ఐడిఎం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన అంతర్జాతీయ సైన్స్, టెక్నాలజీ కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి అధ్యక్షత వహించారు. ఉత్తమ మేధస్సు ఉన్న వారినందరిని ఒకే వేదికపైకి తీసుకురావడం శుభపరిణామమని ఎన్ఐడిఎం, డిఎస్టి ను ఆయన ప్రసంశించారు. మూడు రోజుల సదస్సులో ఆవిష్కరించిన అంశాలను భవిష్యత్ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యాచరణను రూపొందించాలని పిలుపునిచ్చారు.

# శిరోముండనం కేసులో ఏడుగురు అరెస్టు

- సినీ నిర్మాత నూతన్‌నాయుడు ఇంట్లో ఘటన
- దళిత యువకుడికి శిరోముండనం పై రగడ



విశాఖ క్రైమ్ : విశాఖ జిల్లా పెందుర్తి మండలం గిరిప్రసాద్ నగర్ కు చెందిన దళిత యువకుడికి గుండు గీసి దాడి చేసిన ఘటనలో ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ఉదయం పోలీస్ కమిషనరేట్ లో నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

శ్రీకాకుళం జిల్లా పలాస కు చెందిన కర్రీ శ్రీకాంత్ 20 కు నాన్న అమ్మ చెల్లి ఉన్నారు. ఉపాధి కోసం విశాఖ వచ్చిన అతడు నగరంలోని సుజాత నగర్ లో గల సినీ నిర్మాత బిగ్ బాస్ 2 సేమ్ నూతన్ నాయుడు ఇంట్లో నాలుగు నెలల క్రితం పనికి కుదిరాడు.. కాగా ఈ నెల 1 న జీతం తీసుకొని పని మానేశాడు.. తమ ఇంట్లో లో దొరికి గుర్రైన సెల్ ఫోన్ గురించి మాట్లాడాలని నూతన్ నాయుడు భార్య గురువారం రాత్రి శ్రీకాంత్ నీ ఇంటికి రప్పించారు. సెల్ఫోన్ విషయమై నిలదీయడంతో తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాలని చెప్పి శ్రీకాంత్ వెళ్లిపోయాడు ..శుక్రవారం మధ్యాహ్నం మరోసారి సూపర్వైజర్ ద్వారా శ్రీకాంత్ ఇంటికి పిలిపించారు. నూతన్ నాయుడు భార్య ఇంట్లో పని చేస్తున్న సిబ్బంది అతన్ని గట్టిగా కొట్టి ఇ గాయపరిచారు .ఆ తర్వాత బార్బర్ ను పిలిపించి శ్రీకాంత్ గుండు కొట్టించారు. అంతటితో ఆగకుండా రాడ్డు తో దాడి చేసి అతన్ని గాయపరిచారు. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించి పంపించేశారు..

ఈ విషయం మీడియా ద్వారా శ్రీకాంత్ బహిర్గతం చేశాడు. ఎందుకు పోలీసులు అతని స్టేషన్కు తీసుకెళ్ళి విచారించగా మొత్తం వివరాలు ఫిర్యాదు రూపంలో ఇచ్చాడు .ఈ సంఘటనపై కేసు నమోదు చేసి పెందుర్తి పోలీసులు దర్యాప్తు చేయగా దీంట్లో ఏడుగురు భాగస్వాముల్ని గుర్తించి అరెస్టు చేశారు. అందులో లో ఉన్న నూతన్ నాయుడు భార్య ప్రియా మాధురి, ఇందిరా రాణి, వరహాలు బాలగంగాధర్, ఝాన్సీ, సౌజన్య రవికుమార్ తదితరులను శనివారం ఉదయం అరెస్టు చేశారు.

ఈ సంఘటనపై ఇప్పటికే దళిత సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. పోలీస్ కమిషనర్ ను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని తప్పక శిక్షిస్తామని సి పి మనీష్కుమార్ సిన్హా చెప్పడంతో ఆందోళనలు సద్దుమణిగాయి. ఈ విలేకరుల సమావేశంలో సి పి తో పాటు డిసిపి క్రైమ్ , సౌత్ ఇంచార్జి డిసిపి వి. సురేష్ బాబు ఏసీపీ వెస్ట్ ఇంఛార్జ్ శ్రవణ్ కుమార్, పెందుర్తి ఇన్చార్జి సీఐ మల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా గీతం క్రీడాదినోత్సవం

విశాఖపట్నం : కరోనా ధాటికి క్రీడామైదానాలు మూతపడి క్రీడాకారులకు ముఖ్యంగా యువత శారీరక శ్రమకు దూరమైన ప్రస్తుత తరుణంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సరికొత్త పంథాలో శనివారం క్రీడాదినోత్సవాన్ని నిర్వహించింది. ఇంటివద్ద ఉంటూ ఆన్ లైన్ తరగతులకు హాజరవుతున్న విధ్యార్థులకు ప్రముఖ ఫిట్ నెస్ ట్రైనర్లతో జూమ్ తరగతులు నిర్వహించడం, య్యెగ నిపుణుల సూచనలు ఆసక్తికరంగా వెల్ల డించారు. యువత అధికంగా ఇష్టపడే క్రికెట్ లో క్రీడాకారులపై వత్తిడిని పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదర్కొనే వత్తిడితో పోల్చుతూ ప్రముఖ అంతార్జాతీయ అంపైర్, 5 సార్లు ఐసిసి నుంచి ఉత్తమ అంపైర్ అవార్డు అందుకున్న సైమన్ టఫెల్ చేసిన ప్రసంగం ఆలోచింప చేసింది. వత్తిడికి గరయ్యేవారిలో కనిపించే లక్షణాలు క్రికెట్ మైదానంలో క్రీడాకారుల వత్తిడిని ఉదహరిస్తూ విశ్లేషించారు. చెన్నై, ముంబాయ్ నగరాలు భారత్ లో తనకిష్టమని తెలిపాడు. ఈ సారి విశాఖ వచ్చినప్పుడు గీతం క్రికెట్ మైదానంలో విద్యార్థులను కలుస్తానని చెప్పాడు. కార్య క్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పాల్గొని విద్యార్దులకు ఇంటివద్ద ఉంటూ శారీరక దారుడ్యం పెంచుకోవడాని మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు.

# ఎస్పీ బాలు ఆరోగ్యంపై చరణ్ తాజా ప్రకటన



చెన్నై: కరోనాతో పోరాడుతూ చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుప్రసిద్ధ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం నెమ్మదిగా కోలుకుంటున్నారని ఆయన తనయుడు చరణ్ వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చెప్పారు. తన తండ్రి కోలుకొని క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిన్నటితో పోలిస్తే తన తండ్రి ఆరోగ్య పరిస్థితిపై కొత్త సమాచారం ఏమీ లేదన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల మొదటి వారంలో ఎస్పీ బాలు కరోనా బారిన పడటంతో ఆయన్ను చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన వెంటిలేటర్, ఎక్మో సాయంతో ఐసీయూలో ఉండి చికిత్స పొందుతున్నారు.

# యుపిఎస్‌సి పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



విశాఖపట్నం : స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ మరియు నేవల్ అకాడమీ పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పరీక్షల ను పకడ్బందీగా నిర్వహించాలని, కోవిడ్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. సెప్టెంబరు 6 వ తేదీన జరగనున్న ఈ పరీక్షల కు నగరంలో 22 పరీక్షా కేంద్రాల లో 7,782 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని తెలిపారు.

ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ విధించాలని, కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షా కేంద్రాలకు ఎగ్జామినేషన్ మెటీరియల్ రవాణా కు ఎస్కార్ట్ పెట్టాలని పోలీసు శాఖ ను కోరారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఈపిడిసిఎల్ ను కోరారు. కేంద్రాల వద్ద శానిటేషన్ మెరుగు పరచాలని, అభ్యర్థుల కు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, డిస్పోజబుల్ గ్లాసులు అందుబాటులో ఉంచాలని జివియంసీ అధికారులకు తెలిపారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ నుంచి సెప్టెంబర్ 5,6 తేదీలలో పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసి ని కోరారు. పోస్ట్ ఎగ్జామినేషన్ మెటీరియల్ ను విమానం ద్వారా స్పీడ్ పోస్ట్ లో జాగ్రత్తగా పంపడానికి ఏర్పాట్లు చేసుకోవాలని తపాలా శాఖ అధికారులకు తెలిపారు.

కేంద్రాల వద్ద పారామెడికల్ సిబ్బంది ని అందుబాటులో ఉంచాలని, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధం గా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గత ఏడాది ప్రతిభావంతులైన క్రీడాకారులకు 2 కోట్ల రూపాయలు ప్రోత్సాహం

## రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివావరావు



విశాఖపట్నం : గత ఏడాది ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రెండుకోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివావరావు అన్నారు. శనివారం క్రీడాదినోత్సవం పురస్కరించుకుని ఏయూ లో ఉన్న ప్రముఖ హాకీ క్రీడాకారుడు వద్మవిభూషన్ మేజర్ ద్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేసి ప్రముఖులు వివాళ్ళు అర్పించారు. జాతీయ క్రీడా దినోత్సవం వందర్భంగా ముందుగా రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివావరావు, ద్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసారు. అలాగే వైవ్ చాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ది జిల్లా ఓలింపిక్ అసోసియేషన్ అద్యక్షుడు ప్రశన్నకుమార్, ద్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి వందనంచేసారు. ముఖ్య అతిడిగా పాల్గొన్న రాష్ట్ర వర్యాటక శాఖామంత్రి ముత్తశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిభ గలక్రీడాకారులను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో ప్రదమ స్థానంలో నిల్చిన క్రీడాకారులకు 5 లక్షలు, ద్వితీయ స్థానంలో నిల్చిన క్రీడాకారులకు 4 లక్షల రూపాయలు,తృతీయ స్థానంలో నిల్చిన క్రీడాకారులకు 3 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. డావియర్, సబ్ జానియర్ విభాగాల్లో కూడా క్రీడాకారులను ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుటుందన్నారు. గతంలో ఉన్న ఏ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సాహం కల్పించలేదన్నారు. తాము ప్రతిభ గల

క్రీడాకారులు ఆయిన మట్టిలో మాణిక్యాలను గుర్తించి ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందన్నారు. -13 రకాలం క్రీడలు నిర్వహించామన్నారు. ఏయూ వైవస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.ప్రసాదరెడ్డి మాట్లాడుతూ వర్సిటిలో మేజర్ ద్యాన్ చంద్ విగ్రహాన్ని 2009 లో తాను రిజిస్ట్రార్ గా ఉన్న సమయంలో ఏర్పాటు చేసామన్నారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ కు ప్రతి ఏడాది వర్సిటలో ఎంతో మనంగా ఉత్సవాలు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైవ్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. అలాగే జగనన్న విద్యాదీవన, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ తోపాటు పేద విద్యార్థులు ఈ న్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ తోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తోపాటు ఏయూ రిజిస్ట్రార్మచార్యవి. క్రిష్ణమోహన్, ది జిల్లా ఓలింపిక్కసోసియేషన్ కార్యదర్శి మాటక్యాలు, కోశాదికారి బి. రామయ్య, ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ పిచకల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్, జిల్లా క్రీడా సంస్థ చీఫ్ కోచ్ ఎస్.సూర్యారావు, వ్యాయా మ విద్యావిభాగం హే డాక్టర్ ఎ. పల్లవి. ది ఓలింపిక్ అసోసియేషన్ ప్రతినిదులు క్రీడా సంఘాల ప్రతినిదులు డాక్టర్ అచ్చుతరెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డిప్యూటి డి.ఇ.ఓ తోపాటు కోళ్ళు, క్రీడాకులు,పి.ఇ.టెలు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేకి చంద్రబాబు

- దళిత సంక్షేమం జగనన్నతోనే సాధ్యం
- వర్ల రామయ్య నోరు అదుపులో పెట్టుకో
- విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు





అక్కయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పై వర్ల రామయ్య చేసి అనుచిత వాక్యాలకు నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గం యస్.సి సెల్ కమిటీ ఆధ్వర్యంలో NH-5, తాటిచెట్లపాలెం జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని సంఘీభావం తెలియజేసారు.

ఈ సందర్భంగా యస్.సి.సెల్ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు దళిత వ్యతిరేకని అలాగే ఆయన పార్టీలో ఉన్న నాయకులు కూడా ఆయన రాసిచ్చిన స్క్రిప్టును చదువుతారని దళితుడైన వర్ల రామయ్యను ఓడిపోయే రాజ్యసభ సీటుకు నామినేషన్ వెయిచ్చారని అయిన వర్ల రామయ్యకు బుద్ధి రాలేదని అన్నారు. వర్ల రామయ్య వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై చేసిన అనుచితవ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టి నీచ రాజకీయాలకు పాల్పడిన సాంస్కృతి చంద్రబాబు సొంతమని ఇటీవల పుంగనూరులో దళితుడు అనారోగ్యంతో ఓం ప్రతాప్ చనిపోతే దాన్ని చంద్రబాబు రాజకీయం చేయడం దారుణమన్నారు తమ కుమారుడు అనారోగ్యంతో చనిపోయాడని ఓం ప్రతాప్ తల్లిదండ్రులు చెబుతున్న చంద్రబాబు అండ్ కో శవరాజకీయలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పథకాలను అమలుచేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వై.సింద్దార్ధ, కటుమూరి సతీష్,సేనాపతి అప్పారావు,ఆళ్ళ శ్రీను,నీలి రవి,యస్.పద్మారెడ్డి,పి.ఉషాశ్రీ,దుప్పలపూడి శ్రీనివాసరావు,వసంతల అప్పారావు,షేఖ్ బాబ్జి,గంగా మహేష్,కోరిబిల్లి విజయ్,కె.చిన్నా, గౌతమ్,జె.గోవింద్, సుకుమార్, జుంజూరు గోవింద్,ఎర్రంశెట్టి శ్రీను,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com